మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
ఆదివారం
02-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 177
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, ఆదివారం, తిథి : చతుర్దశి రా.08.21 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, మ : 01.18 వరకు, వర్జ్యం: ఉ.09.35-11.01 వరకు, దుర్ముహూర్తం: సా.05.06-05.58 వరకు, రాహుకాలం: సా.05.13-06.50 వరకు

మహారాష్ట్రలో..

ఘోర బస్సు ప్రమాదం

బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం
25మంది ప్రయాణికుల సజీవదహనం
ఏడుగురికి తీవ్ర గాయాలు
ప్రమాదం నుంచి బయటపడ్డ డ్రైవర్, క్లీనర్
సహాయక చర్యలతో పాటు బస్సు ప్రమాదంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు
మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం షిండే
కాలిపోయిన ప్రయాణికుల గుర్తింపునకు చర్యలు
అవసరమైతే డిఎన్ఎ టెస్ట్ చేస్తాం: ఫడ్నవీస్
కేంద్రం కూడా ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధి నుండి మృతుల కుటుంబాలకు 2 లక్షలు పరిహారం
ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్

2

జగనన్న సురక్ష

ఏ ఒక్కరూ మిగిలిపోకుండా..

అర్హులందరికీ లబ్ధి

జూలై 1 నుండి ఆగష్టు 1 వరకు కార్యక్రమం నిర్వహణ

సచివాలయాలవారీగా క్యాంపుల నిర్వహణ
అర్హులను గుర్తించి పూర్తి స్థాయిలో లబ్ది చేకూర్చడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం
పుంగనూరు నుండి ప్రారంభించడం
ఆనందదాయకం : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి
చిరు ధాన్యాల పంట సాగు వైపు రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం : జిల్లా కలెక్టర్
ప్రజలకు వంద శాతం సంక్షేమ పథకాలను అందించాలి
జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టిన మహనీయుడు ముఖ్యమంత్రి : చిత్తూరు ఎంపి
ముఖ్యమంత్రి ఆలోచన.. అక్క చెల్లెమ్మలు ఆనందంగా ఉంటే రాష్ట్రం బాగుంటుంది : తంబళ్లపల్లె ఎమెల్యే

చిత్తూరు/పుంగనూరు, జూలై 1, మనం న్యూస్:

అర్హత ఉండి పథకాల లబ్ధి చేకూరని వారిని గుర్తించి వారికి లబ్ది చేకూర్చడం ద్వారా వంద శాతం పథకాల లబ్ధిని ప్రజలకు అందించే కార్యక్రమమే జగనన్న సురక్ష పథకం అని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి. శనివారం పుంగనూరు పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా ప్రత్యేక అధికారి వీర పాండియన్, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, తంబళ్లపల్లి, చిత్తూరు ఎమ్మెల్యేలు ద్వారకానాథ రెడ్డి, ఆరణి శ్రీనివాసులు, టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి మాట్లాడుతూ అర్హత ఉండి పథకాల లబ్ధి చేకూరని వారిని గుర్తించి జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ది చేకూర్చడం ..మిగతా 2లో

బాబు అవినీతి బట్టబయలు

లింగమనేనికి అద్దె చెల్లిస్తే రుజువులు చూపాలి
అధికార దుర్వినియోగానికి ఇదో మచ్చుతునక
లింగమనేని ఇంటిని ఎసిబి స్వాధీనంపై సజ్జల

అమరావతి, జూలై 1 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న ఇల్లును న్యాయస్థానం జప్తుకు ఆదేశించటం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. రాజధాని విషయంలో చంద్రబాబు అవినీతికి పాల్పడిన వ్యవహారాలు అన్ని బయటకు వస్తాయని అన్నారు. చంద్రబాబు అక్రమంగా నివాసం ఉంటున్న లింగమనేని గెస్ట్ హౌస్‌తోపాటుగా నారాయణ ఆస్తులను పాక్షికంగా జప్తు చేసేందుకు ఏసీబీ కోర్టు అనుమతించటం పై సజ్జల స్పందించారు. లింగమనేని ఇంటికి చంద్రబాబు అద్దె చెల్లిస్తే ఆధారాలు బయటపెట్టాలని సజ్జల రామకృష్ణా రెడ్డి సవాల్ చేశారు. చంద్రబాబుకు, లింగమనేనికి మధ్య ఏం ఒప్పందం జరిగిందో మీడియాకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఒక పరిశోధనా సంస్థ ప్రాథమిక ఆధారాలతోనే చంద్రబాబు ఉంటున్న నివాసాన్ని జప్తు చేసిందని ఆయన వివరించారు. అధికారంలో ఉన్న రోజుల్లో ఈ కుంభకోణంలో అప్పటి మంత్రి నారాయణ కూడా లింక్‌గా వ్యవహరించా రని అన్నారు. అధికార దుర్వినియోగానికి ఈ కేసు నిఖార్సైన ఉదాహరణగా సజ్జల వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేసిన స్కాంలు ఆధారాలతో సహా బయటకు వస్తాయని ..మిగతా 2లో

మాతో పెట్టుకోవద్దు..

మమ్మల్ని రెచ్చగొట్టాలని చూడొద్దు
'హద్దు'లు దాటి బదులిస్తాం
పాకిస్థాన్ నుంచి కొందరు ఉగ్రవాదులు దేశంలోకి చొరబడ్డారు
ఇది ఒకప్పటి ఇండియా కాదు
రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

విశేషాలు.. 2లో



మొదటిసారి కొత్త భవనంలో..

ఈ నెల 20 నుంచి వచ్చే నెల 11 వరకు పార్లమెంట్ సమావేశాలు
17 రోజులపాటు జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
ఈ సమావేశాల్లోనే కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్రం యోచిస్తోందని సమాచారం. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ఈసారి ఆ జాబితాలో ఉంది అంటున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చాలా మంది పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. యూసీసీని కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తుండగా.. మరికొన్ని పార్టీలు మద్దతు ఇచ్చే యోచనలో ఉన్నాయి..

విశేషాలు.. 2లో

పైశాచికానందంలో జగన్ బృందం

చంద్రబాబుకు ఇబ్బందులు కలిగించే యత్నాలు
ప్రతిపక్షం ఉండకూడదన్న భావనలో వైసిపి ప్రభుత్వం
మండిపడ్డ టిడిపి నేత వర్ల రామయ్య

అమరావతి, జూలై 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి జగన్ టీమ్ ప్రతిపక్షాలను ఇబ్బందిపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ఇళ్లు జప్తు చేశారంటూ సజ్జల రామకృష్ణారెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యక్తపరిచిన శునకానందం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు, ప్రతిపక్షం ఉండకూడదని ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశమా అని ప్రశ్నించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అడుగడుగునా ప్రతిపక్షనేత, చంద్రబాబు కదలికలకు అడ్డంకులు కలిగిస్తుంది అందుకేనా అంటూనిలదీశారు. ఆయన అద్దెకు ఉంటున్న ఇళ్లు జప్తు కాబడితే ఆ తగవు ఇంటి యాజమాని లింగమనేని రమేష్‌కు ..మిగతా 2లో

నిర్వాసితులను ముంచాలని చూస్తే.. గోరి కడతాం

వారి సమస్యలు తీర్చకుండా పోలవరం పూర్తికాదు
తప్పుల తడకగా ప్రాజెక్ట్ నిర్మాణం పనులు
నిధులను పంచుకుతింటున్న కాంట్రాక్టర్లు, మంత్రులు
పోలవరం పోరుకేక సభలో లెఫ్ట్ నేతల ఘాటు విమర్శలు
12వరోజు మొదలైన పోరుకేక యాత్ర

ఏలూరు, జూలై 1 (మనం న్యూస్): నిర్వాసితులకు పరిహారం అందించకుండా ముంచాలని చూస్తే బిజెపి, వైసిపిలకు ప్రజలు గోరి కడతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం పూర్తికాకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. పోలవరం డిజైన్లన్నీ పనికిమాలినవని, దీనికి ఏ ఇంజినీర్‌తోనైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. తొలివిడతగా 20 గ్రామాలు మునక అని చెప్పి ఇప్పుడు 36 గ్రామాలను చేర్చారని, అప్పుడు లెక్కలు తప్పని తేలిపోయిందన్నారు. ప్రాజెక్టు అంతా ..మిగతా 2లో

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే

పగులగొట్టండి

బహిరంగ సభ పరిసరాల్లో సీఎం జగన్, మంత్రి కాకాణి ఫ్లెక్సీలు
పేదలు, పెత్తందారులకు మధ్య పోరాటం
అంటూ రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు : నారా లోకేశ్
వైసీపీ మూకల చర్యలతో ముత్తుకూరులో హైటెన్షన్
143వ రోజుకి చేరిన యువగళం పాదయాత్ర

2

విద్యార్థి మృతి..

పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన
బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల సీజ్
పాఠశాల మూసివేతకు జిల్లా విద్యాశాఖ ఆదేశాలు
విద్యార్థి సోహిత్ మృతిపై స్పందించిన జిల్లా విద్యాశాఖ
విచారణకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేసిన డీఈవో రాఘవరెడ్డి
పాఠశాలకు అన్ని ప్రభుత్వ అనుమతులూ రద్దు
నేడు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు

2

ప్రజల భాగస్వామ్యంతోనే

డోన్ అభివృద్ధి

రైల్వే అండర్ బ్రిడ్జికి భూమిపూజ
కొత్త పురపాలక పరిపాలన భవన ప్రారంభోత్సవం
టీడీపీ వాళ్ల వెంచర్లు, భూముల విలువ పెరగడం కోసం పన్నిన కుట్ర : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

2

మంచిమాట

సంస్కారం బాగుంటే
గౌరవం పెరుగుతుంది..
మాట బాగుంటే మర్యాద
పెరుగుతుంది..
నడవడిక బాగుంటే మంచి
సంబంధాలు పెరుగుతాయి

శుభోదయం

మొదటిసారి కొత్త భవనంలో..

న్యూఢిల్లీ, జూలై 1 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 20 నుంచి ఆగస్టు 11 వరకు వర్షాకాల సమావేశాలు జరగనున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈసారి సమావేశాలు తొలుత పాత భవనంలో ప్రారంభమై, మధ్యలో కొత్త భవనంలోకి మారతాయని ఇటీవల అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమావేశాల్లోనే కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్రం యోచిస్తోందని సమాచారం. ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ఈసారి ఆ జాబితాలో ఉంది అంటున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చాలా మంది పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. యూసీసీని కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తుండగా.. మరికొన్ని పార్టీలు మద్దతు ఇచ్చే యోచనలో ఉన్నాయి. అలాగే దీంతోపాటు ఢిల్లీ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల విషయంలో తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై బిల్లును ప్రవేశపెట్టనుందని భోగట్టా. ఈ ఆర్డినెన్స్‌పై కేంద్రం, ఆప్ ప్రభుత్వం మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆప్ ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇవే చివరి వర్షాకాల సమావేశాలు. ఆ ఎన్నికల్లో బీజేపీని గద్దె దింపే లక్ష్యంతో విపక్ష పార్టీలన్నీ కలిసికట్టుగా పోరాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ సమయంలో వివిధ అంశాల్లో అధికార పక్షం బీజేపీని ఆ పార్టీలు గట్టిగానే ప్రశ్నించనున్నాయని తెలుస్తోంది. మణిపుర్ ఘర్షణలపై ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టొచ్చని సమాచారం. ఇదిలా ఉందగా మే 28న ప్రధాని మోదీ పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

మాతో పెట్టుకోవద్దు..

ఛత్తీస్గఢ్, జూలై 1 : భారత్ హాని చేయాలని ఎవరైనా చూస్తే గట్టిగా బదులిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇది ఒకప్పటి ఇండియా కాదంటూ హెచ్చరించారు. ఛత్తీస్గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరించి ఉంటే ఈ పాటికే వామపక్ష తీవ్రవాదాన్ని దేశంలో తుడిచిపెట్టేసేవాళ్లమని అన్నారు. ఛత్తీస్గఢ్‌లోని నక్సల్ ప్రభావిత ప్రాంతమైన కాంకేర్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో శనివారం రాజ్‌నాథ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఉరీ, పుల్వామా ఉగ్రదాడి ఘటనలకు భారత్ బదులిచ్చిన తీరును ప్రస్తావించారు. పాకిస్థాన్ నుంచి కొందరు ఉగ్రవాదులు దేశంలోకి చొరబడ్డారు. మన జవాన్లపై దాడి చేశారు. కొందరు జవాన్లు అమరులయ్యారు. అప్పట్లో నేను హోంమంత్రిగా ఉన్నా. ఢిల్లీలో ప్రధాని మోదీ అత్యవసర సమావేశం నిర్వహించారు. కేవలం పదే నిమిషాల్లో నిర్ణయం తీసుకున్నారు. మన ఆర్మీ జవాన్లు వెంటనే పొరుగుదేశంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను హతమార్చారు అని రాజ్నాథ్ తెలిపారు. పొరుగు దేశానికి ఒక్కటే చెప్పదలచుకున్నా. భారత్‌తో పెట్టుకోవద్దు. మమ్మల్ని రెచ్చగొట్టాలని చూడొద్దు. కేవలం సరిహద్దుల్లోపల నుంచే కాదు.. అవసరమైతే సరిహద్దులు దాటి చంపగలం. ఇది ఒకప్పటి భారత్ కాదు.. ఇప్పుడు పూర్తిగా మారింది అంటూ రాజ్‌నాథ్ హెచ్చరించారు. అయితే, పొరుగుదేశం పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. ఛత్తీస్గఢ్ సుదీర్ఘకాలంగా వామపక్ష తీవ్రవాదంతో ఇబ్బంది పడుతోంది. మోదీ హయాంలో తొమ్మిదేళ్ల కాలంలో చేపట్టిన చర్యల కారణంగా వారి ప్రాబల్యం చాలా వరకు తగ్గింది. దేశవ్యాప్తంగా 10-12 జిల్లాల్లో మాత్రమే ఉంది. అందులో కొన్ని ఛత్తీస్గఢ్‌లోనే ఉన్నాయి అని రాజ్నాథ్ అన్నారు. ఛత్తీస్గఢ్‌లో భూపేశ్ బఘేల్ ప్రభుత్వ హయాంలో మత మార్పిడులు పెరుగుతున్నాయని, ముఖ్యంగా గిరిజన ప్రాబల్యం కలిగిన బస్తర్ ప్రాంతంలో ఇది ఎక్కువగా ఉందన్నారు. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. దీనిపై కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకోవాలన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం రూ.90వేల కోట్లతో మోదీ సర్కారు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని రాజ్నాథ్ ఈ సందర్భంగా ప్రజలకు గుర్తుచేశారు. ఛత్తీస్గఢ్‌లో ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి.

ప్రజల భాగస్వామ్యంతోనే డోన్ అభివృద్ధి

డోన్, జులై 1, (మనం న్యూస్): పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జికి భూమిపూజ, కొత్త పురపాలక పరిపాలన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, డోన్‌లో కొత్త పురపాలక పరిపాలన భవనం సకల సదుపాయాల సమ్మిళితం, టీడీపీ హయాంలో మున్సిపల్ భవనాన్ని 3కి.మీ దూరంలో నిర్మించాలనుకున్నారు, టీడీపీ వాళ్ల వెంచర్లు, భూముల విలువ పెరగడం కోసం పన్నిన కుట్ర అది, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ ప్రయత్నాన్ని అడ్డుకుని, సీఎం జగన్ నాయకత్వంలోని ప్రజల ప్రభుత్వం రాగానే కట్టి చూపించాం. ప్రజలు ఆఫీసులు, పనులకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ కార్యాలయంలో పని చూసుకుని వెళ్లేలా అందరికీ అందుబాటులో ఏర్పాటు, 1912 సంవత్సరంలో రావ్ బహదూర్ శేషారెడ్డి తండ్రి హయాంలో బ్రిటీష్ కాలంలో క్లబ్ ఏర్పాటైంది, వందేళ్ల తర్వాత మళ్లీ అదే స్థలంలో బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంను ఏర్పాటు చేశాం. రూ.60 కోట్లతో డోన్‌లోని కంబాలపాడు సర్కిల్‌లో రహదారిపై వంతెన ఏర్పాటు, బేతంచెర్ల-డోన్ వరకూ రూ.600 కోట్లపైన వ్యయంతో జాతీయ రహదారి ఏర్పాటు దిశగా అడుగులు, రూ.340 కోట్ల వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుతో మరో 3 నెలల్లో డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ తాగు నీరు, యువతకు విద్య, ఉపాధి అవకాశాల కోసం బీసీ,ఎస్సీ నివాస పాఠశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, ఐటీఐ హాస్టల్, కియా ఎక్స్ లెన్స్ నాలెడ్జ్ సెంటర్‌లను తీసుకువచ్చాం, డోన్‌లో కోట్లాది రూపాయలతో ఐటీడీఆర్ ప్రాజెక్టు, 100 పడకల ఆస్పత్రి, కూరగాయల మార్కెట్, ప్యాపిలి ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇండోర్ స్టేడియం, పార్కులు, పర్యాటక కేంద్రాలను స్థాపించాం. రూ.300 కోట్లతో డోన్ వ్యాప్తంగా 28 చెరువులకు నీరు నింపి రైతులకు సాగు నీరందించే కార్యక్రమాన్ని పూర్తి చేశాం. రూ.12 కోట్లతో భవిష్యత్‌లో డోన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా రైల్వే అండర్ బ్రిడ్జి, 280 కుటుంబాలకు టిడ్కో భవన నిర్మాణాలను పూర్తి చేశాం. డోన్ వ్యాప్తంగా 3,300 మందికి జగనన్న పేదలందరికీ ఇల్లు పట్టాలు అందజేశాం. రూ.23 కోట్లతో సబ్ కోర్టు ఏర్పాటు చేయనున్నాం. రూ.10 కోట్లతో బలిజ కమ్యూనిటీ భవన్, వడ్డెర భవన్,మైనార్టీ భవనాలను ఏర్పాటు చేస్తున్నాం. స్థలం ఇవ్వకుండా, వసతులు ఏర్పాటు లేకుండా కూరగాయల మార్కెట్ కు పేరు పెట్టుకున్నారు. వాళ్లు పేరు పెట్టుకున్న కూరగాయల మార్కెట్‌కి కూడా సదుపాయాలను ఏర్పాటు చేశాం. తరతరాలు కులవత్తిలోనే బలహీన వర్గాలని పనిముట్లిచ్చిన చరిత్ర టీడీపీది, మీ భవిష్యత్ తరాలన్నీ అభివద్ధి చెందేలా చదువుకోవాలని ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకారవేతనాలు, జగనన్న విద్యా కానుక, వసతి దీవెనలతో సకల సదుపాయాలను అందించిన ప్రభుత్వం వైసీపీ, డోన్ ప్రజలు ఎవరి హయాంలో ఎంత అభివద్ధి జరిగిందో ఆలోచించాలి.

అర్హులందరికీ లబ్ధి

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా వంద శాతం పథకాల లబ్ధిని ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పౌష్టికాహారంతో కూడిన గోధుమ పిండిని కేజీ రూ.16కే పంపిణీ చేసే కార్యక్రమం పుంగనూరు పట్టణం నుండి ప్రారంభించడం సంతోషకరం అన్నారు. ముఖ్యమంత్రి నాడు చేసిన వాగ్దానాలను పూర్తి చేయడమే కాక వాటిని పకడ్బందీగా అమలు చేయడానికి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని, దీనికి అనుసంధానంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతున్నదన్నారు. సెలవు దినాలతో సంబంధం లేకుండా అవ్వాతాతలకు పింఛన్ అందించడం జరుగుతున్నదని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా పేదరికం అర్హతగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆసుపత్రులను, పాఠశాల భవనాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరించి నాణ్యమైన విద్య, వైద్యం అందించడం జరుగుతున్నదన్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంలో బోధనతో విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా రాణిస్తారని అన్నారు. ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి దాదాపుగా 40వేల పోస్టులను భర్తీ చేయడం జరిగినదని, ఆరోగ్యశ్రీ ద్వారా దాదాపు 3వేలపై చిలుకు జబ్బులకు మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా ఉచితంగా వైద్యం పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అభివృద్ధి ఒక వైపు, సంక్షేమం మరో వైపు చేస్తున్నారన్నారు. వై.యస్.ఆర్ ఆసరా ద్వారా రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు చెల్లించిన రుణాలను మూడు విడతల్లో వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చిరు ధాన్యాల పంటను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, చిత్తూరు జిల్లాలో చిరు ధాన్యాల పంట సాగు కొరకు దాదాపు 15వేల హెక్టార్లలో రాగి పంట లక్ష్యంగా 1,125 క్వింటాల్ రాగి విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా 50శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం చేయడం జరుగుతున్నదన్నారు. రైతులు పండించిన రాగి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరను ఇచ్చి కొనుగోలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య దృష్ట్యా రక్త హీనతలను పోగొట్టే పోషకాలతో కూడిన గోధుమ పిండి (ఫోర్టిఫైడ్ చక్కీ వీట్)ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీతో రాష్ట్రంలోని 128 పట్టణ ప్రాంతాలలో పంపిణీ చేసే కార్యక్రమాన్ని పుంగనూరు పట్టణం నుండి ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వంద శాతం లబ్ధి చేకూర్చేలా ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. పథకాలపై అవగాహన లేకపోవడం, అర్హతకు సంబంధించిన వివిధ సర్టిఫికేట్లు పొందలేకపోవడం, ఆధార్ అనుసంధానం, బయోమెట్రిక్ సమస్యలు రావడం వంటి వివిధ కారణాల వలన కొంత మంది లబ్దిదారులు అర్హత ఉన్నా లబ్ధికి దూరమవుతున్నారని తెలిపారు. సచివాలయాల పరిధిలో వాలంటీర్ల ద్వారా లబ్దిదారుల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని, మండల తహశీల్దార్లు, ఎంపిడిఓలు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రోజుకు ఒక సచివాలయం చొప్పున సందర్శించి ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన దరఖాస్తులను అర్హత మేరకు మంజూరు చేయడం జరుగుతుందని, దీని ద్వారా సంక్షేమ ఫలాలను ప్రజలకు వంద శాతం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణశీ, పలమనేరు కుప్పం మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, జడ్పీసీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఎస్ఓ శంకరన్, డిఆర్డిఏ, మెప్మా, డ్వామా పిడిలు తులసి, రాధమ్మ, గంగాభవాని, జగనన్న సురక్ష పుంగనూరు ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి, పలమనేరు ఆర్డిఓ శివయ్య, తహసీల్దార్ సీతారాం, ఎంపీడీఓ నారాయణ, పుంగనూరు కమిషనర్ నరసింహప్రసాద్, పుంగనూరు మునిసిపల్ చైర్మన్ అలీశీభాషా, పుంగనూరు ఎంపిపి భాస్కర్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, జడ్పీటీసీ జ్ఞాన ప్రసూన, జిల్లా వక్స్ బోర్డ్ ప్రెసిడెంట్ రహమతుల్లా, నాయకులు పెద్దిరెడ్డి, నాగరాజురెడ్డి యాదవ్, చంద్రారెడ్డి యాదవ్, క్రిష్ణమూర్తి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో ఘోర బస్సు ప్రమాదం

ముంబై, జూలై 1 : మహారాష్ట్రలోని బుల్దానాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం వేకువజామున 1.30 గంటల సమయంలో బుల్దానాలోని సమృద్ధి మహామార్గ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఓ ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. కొద్దిసేపట్లోనే బస్సు పూర్తిగా దగ్ధమవడంతో అందులో ప్రయాణిస్తున్న 26 మంది సజీవ దహనమయ్యారు. డ్రైవర్ సహా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ట్రావెల్స్ బస్సు నాగ్‌పూర్ నుంచి పుణె వెళ్తుండగా.. ఒక్కసారిగా టైరు పేలడంతో అదుపు తప్పిందని బుల్దానా ఎస్పీ సునీల్ కడసానే చెప్పారు. పక్కనే ఉన్న స్తంభాన్ని, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడిందని వెల్లడించారు. దీంతో బస్సులో మంటలు చెలరేగాయని, ఏం జరిగిందో తెలుసుకునే లోపే 26 మంది చనిపోయారన్నారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారని తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 33 మంది ఉన్నారన్నారు. బస్సు డ్రైవర్ ప్రాణాలతో బయటపడిట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదం నుంచి బస్సు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే అతను చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తెల్లవారుజామున 1.35 నిమిషాలకు బుల్దానా సిటీ వద్ద బస్సు టైరు పేలినట్లు చెప్పాడు. ఆ వెంటనే బస్సు సడన్‌గా టర్న్ తీసుకున్నట్లు తెలిపాడు. ఆ ఓవర్‌టర్న్ వల్లే బస్సుకు చెందిన డీజిల్ ట్యాంక్ లీకైందని, దాని వల్ల భారీ అగ్నిప్రమాదం సంభవించినట్లు పోలీసులు వెల్లడించారు. బస్సులో మొత్తం 33 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు దక్కించుకున్నారు. ఇద్దరు డ్రైవర్లు, ఓ క్లీనర్ ఉన్నారు. అయితే దీంట్లో ఒక డ్రైవర్ మరణించాడు. క్లీనర్‌తో పాటు మరో డ్రైవర్ అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డారు. డోరు ఉన్న సైడే బస్సు పడిపోవడం వల్ల.. దాని నుంచి జనం తప్పించుకోలేకపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంలో సజీవంగా ఉన్న వారు డ్రైవర్ సైడ్ వద్ద ఉన్న క్యాబిన్ సీటులో కూర్చున్నారు. వాళ్లు ముందు అద్దాలను పగులగొట్టి తప్పించుకున్నారు. ప్రమాదం సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు అందరూ నిద్రలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైంది విదర్భ ట్రావెల్స్‌కు చెందిన బస్సుగా గుర్తించారు. నాగపూర్ నుంచి పుణె వెళ్తుంటే ఈ ఘటన జరిగింది. మృతిచెందిన కుటుంబాలకు సీఎం షిండే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బుల్దానా జిల్లా శాఖ రెండు హెల్ప్‌లైన్ 7020435954, 07262242683)నెంబర్లను విడుదల చేశారు. బస్సు డ్రైవర్‌ను, కండక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ తెలిపారు. ఆ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అవసరమైతే డిఎన్ఎ టెస్ట్ చేస్తాం: ఫడ్నవీస్

ఈ ఘటనపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ.. ఈ ప్రమాదంలో 26 మంది చనిపోయారు, ఏడుగురు గాయపడ్డారు. మృతదేహాలను గుర్తించడానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మానవతప్పిదం వలన ప్రమాదం జరిగిందా? లేక సాంకేతిక లోపం వలన జరిగిందా అన్నది విచారణలో తెలుస్తుందన్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. వీలయితే స్మార్ట్ సిస్టమ్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు నష్టపరిహారాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. కేంద్రం కూడా ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధి నుండి మృతుల కుటుంబాలకు 2 లక్షలు పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సీఎం ఏకనాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సందర్శించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని కూడా వాళ్లు కలవనున్నారు.

నిర్వాసితులను ముంచాలని చూస్తే.. గోరి కడతాం

(మొదటిపేజీ తరువాయి)

తప్పుల తడకగా కొనసాగుతుందన్నారు. నిధులన్నీ కాంట్రాక్టర్లు, మంత్రులు, నాయకులు పంచుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం నిర్వాసితుల సమస్యను తన బాధ్యత కానట్టుగా వ్యవహరించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెత్తిన వేసుకుంది గనుక సమాధానం చెప్పాలన్నారు. పోలవరం పోరుకేక పాదయాత్ర 12వ రోజు శనివారం జిల్లా కేంద్రమైన ఏలూరులో ప్రారంభమైంది. తంగెళ్లమూడి వంతెన, 12 పంపుల సెంటర్, పవర్‌పేట రేల్వేస్టేషన్ కూడలి మీదుగా ఆర్ఆర్ పేట్ వరకూ పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆర్ఆర్‌పేట పార్క్ వద్ద జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడారు. 12 రోజులుగా సాగుతున్న ఈ పాదయాత్ర నిర్వాసితుల కడుపు మంట యాత్రగా అభివర్ణించారు. పదేళ్లుగా చూసి విసిగిపోయి ఏదోకటి తేల్చుకోవాలనే కసితో ఆదివాసీలంతా యాత్ర చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకూ 270 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగిందన్నారు. నిర్వాసిత మండలాలైన అల్లూరి సీతారామరాజు జిల్లా, కుక్కునూరు, వేలేరుపాడు గ్రామాల్లో రోడ్లు నరకప్రాయంగా ఉన్నాయన్నారు. నిర్వాసిత గ్రామాలను పూర్తిగా గాలికొదిలేశారని తెలిపారు. ఇప్పటికే పోర్టులు, రోడ్డు వంటివాటిని మింగేస్తున్న అదాని జీలుగుమిల్లిలో ఆయుధ ఫ్యాక్టరీ పెట్టి కబళించాలని చూస్తున్నారన్నారు. ఈ మండలంలో ఆరు వేల ఎకరాలు సేకరించి నిర్వాసితులకు కాలనీలు కడుతున్నారని తెలిపారు. పరిహారం ఇవ్వకపోవడంతో ఇప్పటి వరకూ 20 శాతంకు మించి కుటుంబాలు రాలేదని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి నాయకులు కులం, మతం పేరుతో సొల్లు కబుర్లు చెబుతారని, కేంద్రంలోని తమ మోడినీ మాత్రం నిర్వాసితుల సమస్య గురించి అడగరన్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు బిజెపికి అడుగులొత్తడం దారుణమన్నారు. బిజెపిని ప్రజలు ఛీకొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ నెల నాలుగో తేదీన సభ అనంతరం కార్యాచరణ ప్రకటిస్తామని, ప్రభుత్వం దిగిరాకపోతే ప్రతి గ్రామాన్ని సమర క్షేత్రంగా మారుస్తామ న్నారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం కింద రూ.30వేలు కోట్లు ఇవ్వాల్సి ఉందని, కేంద్రం నిధులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కేంద్రంలో మోడీ ఇవ్వడం లేదని, సీఎం జగన్ అడగడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఏలూరులో పోలవరం పోరుకేక పాదయాత్రకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. పాదయాత్ర బృందంతో కలిసి నడిచి ఆర్ఆర్‌పేట పార్క్ వద్ద జరిగిన బహిరంగ సభలో పాల్గొని రామకృష్ణ మాట్లాడారు. 2020కు పోలవరం పూర్తిచేస్తామని చెప్పి నాలుగేళ్లు అయ్యిందన్నారు. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ఇళ్లు, భూమి, ఉపాధి లేకుండా పోయిందన్నారు. వారు త్యాగాల కారణంగానే పోలవరం పూర్తవుతుం దన్నారు. మంత్రులు, మేధావులు, రాజకీయ పార్టీలు నిర్వాసితుల సమస్యలపై మాట్లాడాలన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, నిర్వాసితుల సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పోలవరం మొదలై దశాబ్దకాలం గడిచినా ఇళ్లు, పరిహారం, ఉపాధి చూపించ లేదన్నారు. మోడిని నిధులు అడిగే పరిస్థితిలో జగన్ లేరన్నారు. నిర్వాసితుల సమస్య పరిష్కారం కావాలంటే నిధులు కావాలన్నారు. ఢల్లీలో రాష్ట్ర బిజెపి నాయకులు నిర్వాసితుల గురించి అడగడం లేదన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామన్నారు. పాదయాత్రకు టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడేటి చంటి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్, ఆలిండియా లాయర్స్ యూనియన్, చేతివృత్తిదారుల సంఘంతోపాటు పలు సంఘాలు ఘనస్వాగతం పలికి సంఘీభావం తెలిపాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు, వి.ఉమామహే శ్వరరావు జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు, కాంగ్రెస్ నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు, సిపిఎం రాష్ట్రనాయకులు, కె.ధనలక్ష్మి, కె.ఉమామహేశ్వరరావు, యం. భాస్కరయ్య, జి.బేబిరాణి, జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఐ నాయకులు డేగా ప్రభాకర్, మన్నవ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి

నెల్లూరు, జూలై 1 (మనం న్యూస్): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 143వ రోజు సర్వేపల్లి నియోజకవర్గంలో కొనసాగింది. ఈ సందర్భంగా ముత్తుకూరులో ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడారు. కోర్టు దొంగ కాకాణి.. ఎమ్మెల్యేలను నాపైకి పంపిస్తున్నాడు. సైకో జగన్ పోలీసులను మొదట నాపైకి పంపించాడు.. ఆ తర్వాత కోడిగుడ్లు వేయించాడు. మన వాళ్లు ఆమ్లెట్లు వేసి పంపించారు. ఊరుకో సత్యనాదెళ్లను తయారు చేస్తానని చెబుతున్న జగన్.. ఊరుకో అసంతబాబును తయారు చేస్తున్నాడు. రాష్ట్రాన్ని గంజాయి వ్యాపారంతో నింపాడు. సైకో జగన్‌కు బిల్డప్ తప్ప ఏమీ లేదు. పన్నులతో ప్రజలపై బాదుడే బాదుడు. దేశ చరిత్రలో 100 పథకాలను రద్దు చేసిన ముఖ్యమంత్రి జగన్. జాబ్ క్యాలెండర్ లేదు.. మెగా డీఎస్సీ లేదు. వచ్చేది టీడీపీ ప్రభుత్వం.. సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి. ఈ ప్రభుత్వం మైనార్టీలను వేధించింది. ఎమ్మెల్యే అనిల్‌కు సీటు లేదని చెప్పడంతో ఫ్రస్ట్రేషన్‌తో ఏదేదో మాట్లాడుతున్నాడు అని నారా లోకేశ్ విమర్శించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ''సంస్కారం లేని కాకాణి పోటీగా పోస్టర్లు వేయించారు. పోలీసులకు పౌరుషం లేదు. దమ్ముంటే రైతుల కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి ఒక్క జీవో తీసుకురా. అక్రమ కేసులు పెట్టించావు.. దమ్ముంటే అరెస్టు చేయించు. అన్నదాతలు ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అరాచకంగా మార్చాడు మీ ముఖ్యమంత్రి'' అని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

బాబు అవినీతి బట్టబయలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ప్రాథమిక ఆధారాలను బట్టి సంతృప్తి చెందటం వల్లనే జప్తునకు కోర్టు అనుమతించిందని అన్నారు. పెద్దనోరు పెట్టుకుని మాట్లాడితే అబద్దాలు నిజాలు అయిపోతాయి అన్నట్లుగా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తోందని సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. కుంభకోణమే జరుగలేదంటూ బుకాయిస్తున్న తెలుగుదేశం ఎందుకు భయపడుతోందో చెప్పాలన్నారు. చంద్రబాబు తన హయాంలో లింగమనేని ఇల్లు ప్రభుత్వానికి ఇచ్చినట్లు చెప్పటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉన్నవి లేనట్లుగా ప్రచారం చేసి, నోరు ఉంది కదా అని ఏదొ కటి మాట్లాడేస్తే సరిపోదని ఆయన హితవు పలికారు. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ తెలుగు దేశం నేతలు చేస్తున్న ప్రచారాలను స

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో వైభవంగా కవచ ప్రతిష్ట

తిరుపతి(టీటీడీ),జూలై 1, మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవింద రాజ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జ్యేష్ఠాభిషేకంలో రెండో రోజు శనివారంకవచప్రతిష్ట వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. అనంతరం ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించికవచప్రతిష్ట చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాఢ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ప్రధానా ర్చకులుశ్రీనివాస దీక్షితులు, ఏఈవో రవికుమార్ రెడ్డి, సూప రింటెండెంట్లు నారాయణ, మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ,ధనంజయులు పాల్గొన్నారు.

జూలై 4న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రాక

చిత్తూరు, జూలై 1, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఒక రోజు పర్యటనలో భాగంగా జూలై 4 న జిల్లాకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జూలై 4న ఉ.10.00 గం.లకు చిత్తూరులోని మెసానికల్ గ్రౌండ్స్ నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని, అనంతరం రోడ్డు మార్గంలో ఉ.10.30 గం. లకు చిత్తూరు డైరీ చేరుకొని డైరీ నిర్మాణానికి భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని, అమూల్ సంస్థ ప్రతినిధులతో పరస్పర చర్చల్లో పాల్గొంటారని తెలిపారు. డైరీ నుండి బయల్దేరి ఉ.10.55 గం.లకు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం చేరుకొని వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఎగ్జిబిషన్, ఫోటో సెషన్ ను పరిశీలించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. తదనంతరం హెలికాప్టర్ ద్వారా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి బయల్దేరి మ.12.55 గం.లకు చిత్తూరు సిఎంసి ఆసుపత్రి చేరుకొని 300 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ, శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మ.1.30 హెలికాప్టర్ మార్గంలో రేణిగుంట బయల్దేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

సురేష్ బాబును కలసిన మోడల్ కాలనీ వాసులు

కుప్పం, జూలై 1, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీకి సంభందించి డాక్టర్ సురేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభి నందనలు తెలిపిన మోడల్ కాలనీ, రాగిమానిమిట్ట తెలుగు దేశం పార్టీ నాయకులు,యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రేపు గరుడ సేవ

తిరుమల, జూలై 1, మనం న్యూస్: పౌర్ణమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో జులై 3న గరుడసేవ జరుగనుంది. ఈ రోజు గురు పౌర్ణమి కావడం విశేషం. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితు డైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు..

అర్హత ఉండి లబ్ధి పొందని వారి కోసమే జగనన్న సురక్ష

- మేయర్ శిరీష, కమిషనర్ హరిత
- ప్రజా పథకాల సృష్టి కర్త జగన్ మోహన్ రెడ్డి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్
- అర్హత వున్నవారిని గుర్తించేందుకే ఈ కార్యక్రమం
- ఆర్డిఓ కనక నరసారెడ్డి

తిరుపతి కార్పొరేషన్, జూలై 1, మనం న్యూస్: అర్హులై వుండి కూడా ప్రభుత్వ పథకాలు పొందలేని వారిని గుర్తించి, వారికి అవసరమైన సర్టిఫికెట్స్ ఇప్పించి, ప్రభుత్వ పథకాలను వారికి అందేలా చేయడం కోసమే ఈ జగనన్న సురక్షా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మొదటి సారిగా శనివారం 40వ డివిజన్ 1,2 సచివాలయాల పరిధిలోని ప్రజల కోసం ఎన్.జి.ఓ కాలనీలో, 41వ డివిజన్ 1,2 సచివాలయాల పరిధిలోని ప్రజల కోసం అంబేద్కర్ కాలనీలో, 42వ డివిజన్ 1,2, అదే విధంగా 43వ డివిజన్ 1,2 సచివాలయాల పరిధిలోని ప్రజల కోసం శాంతినగర్లో ఏర్పాటు చేసిన జగనన్నా సురక్షా క్యాంపులలో ధరఖాస్తు చేసుకున్న ప్రజలకి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, తిరుపతి ఆర్డిఓ కనకనరసా రెడ్డి, అర్బన్ తాసీల్దార్ వెంకటరమణ, అదనపు కమిషనర్ సునీత చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో, అర్హులై వుండి కూడా కొన్ని సర్టిఫికెట్లు లేక పథకాలను పొందలేక పోతున్న వారిని ద్వార గుర్తించి, వారికి పథకాలు అందేలా చూసేందుకే ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. కుల, మతాలకు అతీతంగా అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రజలకి అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు కుల, నివాస ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, మ్యారేజ్ సర్టిఫికెట్స్, ఫ్యామిలి మెంబర్స్ సర్టిఫికెట్స్, కొత్త రేషన్ కార్డ్, రేషన్ కార్డ్ విభజన, భూకొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూవివరాల నమోదులో మార్పులు చేర్పులు, కోలు గుర్తింపు కార్డులకు ఎలాంటి రుసుము తీసుకోకుండ జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. వాలంటీర్లు మీ ఇంటి వద్దకే వచ్చి మీకు కావల్సిన సర్టిఫికెట్స్ కొరకు ఉచితంగా ధరఖాస్తులు తీసుకొని మీకు కావల్సిన సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ హరిత ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ఇంతకు ముందు ప్రభుత్వాల్లో ప్రజలు తమ పనుల కోసం, తమకు కావల్సిన సర్టిఫికెట్లు కోసం ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగే వారని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ప్రజల వద్దకు వాలంటీర్లు వచ్చి సర్వీసు చేస్తున్నారని, మీ వార్డుల్లో మీకు సమీపంలోని సచివాలయాల ద్వారా అన్ని సేవలు అందించడం జరుగుతున్నాయ న్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేని ప్రజా పథకాలను తీసు కొచ్చిన ఘనత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మన మంతా జగన్ మోహన్

రెడ్డికి అండగా నిలవడం ద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి వెలుతుందని భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి ఆర్డివో కనకనరసా రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు తమ పరిధిలో అర్హత వుండి నవరత్నాల పథకాలు అందుకోలేని వారిని గుర్తించి వారికి ఆయా పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత వుందన్నారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రయోజన పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు లడ్డు భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాధా యాదవ్, పుణిత, రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, మునిరామిరెడ్డి, అధికారులు క్యాంప్ కో ఆర్డినేటర్ సుపర్డెంట్ పి.రవి, డి.ఎఫ్.ఓ శ్రీనివాసరావు, డిఈలు విజయకుమార్ రెడ్డి, గోమతి, ఫైర్ ఆఫిసర్ శ్రీనాథ రెడ్డి, డివిజన్ నాయకులు బాలిశెట్టి కిశోర్, రాజేష్, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు విజయా డెయిరీ స్క్రాప్‌లో కోట్లాది రూపాయల కుంభకోణం

చిత్తూరు, జూలై 1, మనం న్యూస్): ఐదు కోట్ల విలువైన స్టీల్ సామాగ్రి కోటిన్నరకే కొట్టేసిన శిష్యగణం. సీఎం పర్యటనకు ముందే ఖాళీ చేయాలని నిబంధన. ఇప్పటివరకు అంగుళం కూడా తరలించని గుత్తేగారు. సామాగ్రిని వెనకవైపు సర్దేసి కోట్లు కొల్లగొట్టేందుకు స్కెచ్. చిత్తూరు విజయా డెయిరీలో స్క్రాప్ పేరుతో కోట్లు కొల్లగొట్టేందుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అందులో ఉన్న విలువైన స్టీల్‌ను తుక్కు కింద విక్రయించేందుకు అధికారులు నిర్ణయించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగానే అందులోని సామాగ్రిని ఖాళీ చేయాలనే నిబంధనతో కలెక్టర్ టెండర్ ఖరారు చేశారు. అయితే ఈ వేలంపాటలో ఒక వర్గం సిండికేట్‌గా ఏర్పడి కోట్ల రూపాయల కుంభకోణానికి తెరలేపింది. ప్రముఖ స్టీల్ సంస్థలకు విక్రయించాల్సిన వస్తువులను గుజిరి వ్యాపారస్తులకు నామమాత్రపు ధరకు కట్టబెడుతున్నారు. ఈ టెండరు ఓ స్థానిక గుజిరి వ్యాపారి ఒక కోటి 40 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ టెండర్‌లో 150 మంది పాల్గొన్నారు. వారందరికీ ఎంతో కొంత ఇస్తానని ఒప్పించి కొందరు సిండికేట్ గా ఏర్పడ్డారు. అయితే ఈ సామాగ్రిని ఖాళీ చేయడానికి కనీసం మూడు నెలలు సమయం కావాలని కోరారు. దీనివల్ల ఈ సామాగ్రికి ఎక్కువ రేటు తీసుకోవచ్చని వారి ఎత్తుగడ. ప్రస్తుతం సీఎం పర్యటించే ప్రాంతంలో ఉన్న సామాగ్రి వెనుకవైపుకు తరలించి పెట్టారు. ఈ టెండర్‌కి ప్రముఖ

సంస్థలను ఆహ్వానించి ఉంటే ప్రభుత్వానికి మరింత ఆదాయం సమకూరి ఉండేది. అదేవిధంగా ఆ సంస్థలు వెంటనే సామాగ్రిని తరలించి ఉండేవి. స్థానికంగా ఉండే స్క్రాప్ డీలర్లకు ఇంత సామాగ్రిని వెంటనే తరలించే సామర్థ్యం లేదు. తగిన భద్రత ప్రమాణాలు పాటించే యంత్రాంగం లేదు. అయినా వీరికి కట్టబెట్టడం వెనక అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. గుజురి వ్యాపారస్తుల మధ్య వాటాల పంపకంలో తేడా రావడంతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. సీఎం పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తి అయిన నేపథ్యంలో టెండర్ రద్దుచేసి కొత్తగా పిలుస్తారా.. దీనిపై కలెక్టర్ ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

ఇసుక అక్రమ రవాణాపై చంద్రబాబుకు ఫిర్యాదు

- ఐ.టిడిపి జలగం.చక్రి, సాగర్ క్రిష్ణ

తొట్టంబేడు, జూలై 1, మనం న్యూస్: మంగళగిరి తెదేపా జాతీయ కార్యాలయంలో అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శ్రీకాళహస్తి ఐ.టిడిపి నాయకులు జలగం.చక్రి నాయుడు, సాగర్ క్రిష్ణ కలిసి తొట్టంబేడు మండలం పెన్నలపాడు వ్యవసాయ భూములకు ఆనుకుని ఉన్న స్వర్ణముఖి నదిలో ఇసుక తోలుటకు అనుమతి లేనప్పటికీ టిప్పర్లు,ట్రాక్టర్లు యదేచ్ఛగా ఇసుక తరలిస్తుంటే మూడు రోజుల క్రితం గ్రామస్తులు ధర్నా నిర్వహిస్తుంటే ప్రజలకు అండగా నిలబడి ఇసుక టిప్పర్లను ఆపాల్సిన పోలీసులు ఆ పని చేయకపోగా స్పెషల్ పోలీసు టీమ్‌తో పదుల సంఖ్యలో పోలీసులు అక్కడకు చేరుకుని ప్రజలను చెదరకొట్టి ఇసుక లారీలు, ట్రాక్టర్లకు దారిపొడవునా పోలీస్ ఎస్కార్ట్ వాహనాలతో భద్రత కల్పిస్తూ ఇసుక అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు ఈ విషయాన్ని ఫోటోలు, ఆధారాలతో సహా చంద్రబాబు నాయుడు ద్రుష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన బాబు లీగల్ టీమ్ని పిలిచి మాతో కో ఆర్డినేట్ చేయమని

ఆదేశించడం జరిగింది. అదేవిధంగా అధికార పార్టీ కనుసన్నల్లో అక్రమాలకు, అవినీతికి పాల్పడుతన్న అధికారుల లిస్ట్ బాబు కి అందివ్వడం జరిగింది. అధికారంలోకి రాగానే తగిన చర్యలు తీసుకుంటానని బాబు హామీ ఇవ్వడం ఇచ్చారని అన్నారు.

పూర్వ ఎస్వీ వైద్య విద్యార్థుల కలయిక

తిరుపతి హెల్త్, జూలై 1, మనం న్యూస్ : 1995 పూర్వం ఎస్ వి వైద్య విద్యార్థుల కలయిక శనివారం శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాలలో జరిగినది. శనివారము ఎస్‌వి వైద్య కళాశాలలో 1995 వ సంవ త్సరపు ఎంబీబీఎస్ పూర్వ వైద్య విద్యార్థులు దేశ విదేశాల నుండి భారత దేశంలో, ఆంధ్రప్రదేశ్లో వివిధ ప్రదేశాల నుండి ఈరోజు పూర్వ వైద్య విద్యార్థుల కలయిక జరిగినది. ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వ ర్యంలో ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా అపురూప కలయిక జరగడం ఎంతో సంతోషదాయకంగా ఉందని, 28 సంవత్స రముల తర్వాత ఈ పూర్వ వైద్య విద్యార్థులు వారి యొక్క మరపురాని రోజుల ను, వారికి చదువులు నేర్పించిన వైద్య అధ్యాపకులను గౌరవపదంగా ప్రపంచ వైద్యుల దినం సందర్భంగా సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందని తెలిపారు. 1995వ బ్యాచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ హరి బాబు, మాట్లాడుతూ మేము చదువుకున్న వైద్య కళాశాలకు మా వంతు సహాయ సహకారాలు అందించాలని ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపాల్ కు విన్నవించారు. అందుకు కావలసిన ప్రతిపాదనని తయారు చేసుకుని ప్రిన్సిపాల్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు దేశ విదేశాల నుండి వచ్చిన 1995 వ సంవత్సరపు రియూనియన్ వైద్య విద్యార్థులు వారు చదువుకున్న క్లాస్ రూమ్ లోకి వెళ్లి సరదాగా గడిపి మరపురాని రోజులను గుర్తు చేసుకున్నారు. మా బ్యాచ్ లో కర్ణాటక క్యాడర్ చెందిన ఐ.ఏ.ఎస్. డాక్టర్ ప్రసాద్, ఎన్నో పనులు ఉన్నా కూడా తన మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన 1995 వ బ్యాచ్ మాకు ఇది చాలా శుభదినం ప్రపంచ వైద్యుల దినోత్సవం రోజు మా తోటి మిత్రులను కలవడం ఎంతో ఆనందం కలిగిస్తుందని తెలిపారు. మరలా 2025 వ సంవత్సరం మా రియోనియన్ మరలా కలుస్తామని తెలిపారు. వైద్య కళాశాలకు కావలసిన చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, మరుపురాని రోజుల కోసం ఒక మంచి పాటను పాడి అందరిని అలరించారు.ఈ కార్యక్రమానికి ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్ డాక్టర్. వసుంధర దేవి, (ఎకడమిక్), డాక్టర వెంకటే శ్వర్లు ,(అడ్మిన్), డాక్టర్ బలరామరాజు, డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఎన్వి రమణయ్య, డాక్టర్ ఆర్కుగం, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాయపు రమేష్ బాబు, పద్మావతి మహిళా వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, నారాయ ణాద్రి ఆస్పత్రి డాక్టర్ సునంద కుమార్ రెడ్డి, చిన్న పిల్లల విభాగాధిపతి డాక్టర్ కిరీటి, పూర్వ వైద్య విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

కాలువల్లో చెత్త వేసే వారికి జరిమాన విధించండి

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూలై 01 మనం న్యూస్: నగరంలో ఎక్కడైన కాలువల్లో చెత్త వేసే వారిని గుర్తించి వారికి జరిమాన విధించాలని, అదేవిధంగ రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేసే వారికి కూడా జరిమానాలు విధించాలని అధికారులనుద్దేసించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలోని గంగమ్మగుడి, పెద్దకాపు లే అవుట్, జయ శ్యాం థీయేటర్ పరిసరాలు, శ్రీనివాసం ముందర ఏరియాలో శనివారం ఉదయం కమిషన్ హరిత పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు కమిషనర్ హరిత సూచనలు చేస్తూ రోడ్లపై శానిటేషన్‌కి ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ సర్వేక్షన్లో ముందుకు వెల్లాలంటె ముఖ్యంగా పరిసరాలు, కాలువలు, రహ దారులు శుభ్రంగా వుండాలన్నారు. కాలువలు ఎప్పటి కప్పుడు శుభ్రం చేసేలా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా వుండాల న్నారు. పెద్ద ఓపెన్ కాలువలుపై చెత్త వేయకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ వ్యర్థాలను తెచ్చి రోడ్లపై వేసేస్తున్న వారిని కూడా గుర్తించాలని, అవసరమైతే సమీప సిసి కెమెరాలను పరిశీలించి చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని, వ్యర్థాలు వేసే వాహనాలను సీజ్ చేయాలన్నారు. శానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ శానిటేషన్ వర్కర్స్ అందరూ పనిలోకి వచ్చి కాలువలు, వీధులు శుభ్రం చేస్తున్నారా అని నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. రోడ్ల ప్రక్కనున్న నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు, సెట్ బ్యాక్ వదలకుండ నిర్మాణాలు ఎక్కడగాని నిర్మించకుండా ప్లానింగ్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ప్లానింగ్ అధికారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డిఈ దేవిక, శానిటరి సూపర్ వైజర్ సుమతి, వార్డ్ నాయకులు దొడ్డారెడ్డి శేఖర్ రెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సుధీర్

కుప్పం, జూలై 1, మనం న్యూస్ : కుప్పం మున్సి పాలిటీ సంబంధించి 6 వార్డు అనిమిగానిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీమతి జయంతి ఇళయరాజా ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ జగనన్న సురక్ష కార్య క్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వాలంటీర్లు అందరూ వారి కేటాయించిన 50 ఇంట్లో ప్రతి ఒక్కరికి కావలసినటువంటి సర్టిఫికెట్లు క్యాస్ట్, ఇన్కమ్, నేటివిటీ, బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు రెవిన్యూ కి సంబంధించి నటువంటి ముటేషన్, వన్ బి, అడంగల్ ఇటువంటి సుమారు 11 సర్టిఫికెట్లు వారికి ఫ్రీగా డబ్బులు తీసుకోకుండా సచివా లయంలో అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా రిజిస్ట్రేషన్ వంటివి కూడా సచివాలయంలో చేయబడును దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము కార్యక్ర మంలో జగనన్న సురక్ష జిల్లా నోడల్ ఆఫీసర్, నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ ,మరియు మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేశారు.

జగనన్న సురక్ష నిరుపేద ప్రజల పాలిట కల్పతరువు

• జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప

ములకలచెరువు, జూలై 1, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం నిరుపేద ప్రజల పాలిట కల్పతరువులా నిలిచిందని తంబళ్లపల్లె నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బిసి జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప పేర్కొన్నారు. శనివారం తంబళ్లపల్లె మండలంలోని కోటకొండలో సర్పంచ్ లు అరుణ చంద్రశేఖర్, లాయర్ శంకర్ నాయక్, ఎంపీటీసీ కవిత పద్మనాభ రెడ్డి ల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం లో భాగంగా నిరుపేద ప్రజలు తమకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు సమస్యలు పరిష్కారం.రూపాయి ఖర్చు లేకుండా మీ ఇంటికే చేర్చే బాధ్యత అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఇంటి గడప తొక్కి వారికి సంబంధించిన సమస్యలను గుర్తించాలని సమస్యల పరిష్కారం యుద్ధ ప్రాతిపదికన అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో నిరుపేదలు పలు రకాల సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేక ఇబ్బంది పడే వారని నేడు ఆ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం తో నేడు గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేయడం హర్షనీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తెచ్చి పరి ష్కరించుకోవాలని ఇందుకు అధికారులు తోపాటు స్థానిక ప్రజాప్ర తిని ధులు సైతం పూర్తి సహకారం అందించాలని సూచించారు. గ్రామస భల విజయవంతానికి కార్యదర్శి, వాలంటీర్లు, గృహ సారథులు, మహిళా సంఘాలు సహకరించాలన్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం పేద ప్రజల పాలిట ఓ వరమని కొనియాడారు. మండల స్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి ప థకాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చేసిన చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి చేశాడని దీనికి తోడు జగనన్న సురక్ష పథకం తో గ్రామ సీమల్లో 100% అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు. వైకాపా మండల కన్వీనర్ చౌడేశ్వర మాట్లాడుతూ జన రంజకంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి, తంబళ్లపల్లిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనా థరెడ్డిల పాలనకు జగనన్న సురక్ష పథకం తోడైతే అభివృద్ధిలో తిరుగు లేదన్నారు.ఈ సందర్భంగా గ్రామ సభలో కోటకొండ, ఎగువ సుగాలి తాండ పంచాయతీలకు సంబంధించి 106 మందికి పలు రకాల సర్టిఫికెట్లను అక్కడి కక్కడే పంపిణీ చేశారు. అదేవిధంగా ఆధార్ కార్డుకు సంబంధించిన సమస్యలను గ్రామ సచివాలయంలో పరిష్కారం చేశారు. కోటకొండ గ్రామసభ పూర్తయ్యేంతవరకు స్థానిక ప్రజల నుండి ఎలాంటి సమస్యలు రాకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఏ వో ఆనంద్ కుమార్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఐకెపి సీసీ బద్రి, వాటర్ షెడ్ చైర్మన్ మల్లికార్జున, మార్కెట్ కమిటీ మెంబర్ కొక్కంటి భాస్కర్, ఉప్పు రెడ్డి కుమార్, కార్యదర్శిలు గాయత్రి, నాగ మణి, నందా, అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షా కార్యక్రమంలో 225 ధృవపత్రాలు ఉచిత పంపిణీ

రామకుప్పం, జూలై 1, మనం న్యూస్ : మండల కేంద్రం లోని రామకుప్పం-1 సచివాలయం లో శనివారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ఉచితంగా 225 ధ్రువపత్రాలు అందినట్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారి చెన్నారెడ్డి మండల ప్రత్యేక అధికార్లు ఎం. పి. డి. ఓ రాదాకృష్ణ తహసీల్దార్ మురళి తెలిపారు రాష ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సరిక్షితా కా ర్యక్రమం ద్వారా ప్రజలకు 11 రాకాల ధ్రువపత్రాలను ఉచి తం గా అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కుల ధృవీకరణ పత్రాలు 106, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు114, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు 0, బియ్యం కార్డులు 18, మరియు ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ 05 మొదలైన సేవల ధృవ పత్రాలు మొత్తంగా 225 అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి శ్రీ చిన్నా రెడ్డి, మండల స్థాయి ప్రత్యేక అధికారి పురుషోత్తం,మండల ఎంపీపీ సుబ్రమణ్యం స్థానిక సర్పంచ్ మురళీ కృష్ణ మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపిడిఓ రాధాకృష్ణ తహసీల్దారు మురళీ వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రేపటి గ్రీవెన్స్ డే రద్దు

• జిల్లా కలెక్టర్

చిత్తూరు,జూలై 1, మనం న్యూస్ : ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లలో అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ఈనెల 3 న జరుగు గ్రీవెన్స్ డేను రద్దు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీ దారులందరూ గమనించి దూరప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం నిమిత్తం అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

రేపు సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పూజలు

రామకుప్పం, జూలై 1, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పంలో నెలకొనియున్న శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో 3 వతేది సోమవారం గురుపౌర్ణమి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధికమిటి తెలిపింది రామకుప్పంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిర్డి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం 9 గంటలకు అభిషేకములు 9.30 గంటల నుండి భక్తులు ప్రత్యేక పూజలు 11 గంటలకు సాయిబాబా భజనలు మధ్యాహ్నం 1 గంటకు మంగళహారతులు తీర్థప్ర శాదాలు వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు భక్తదాలు పాల్గొని స్వామి వారికి పూజలు సమర్పించి తీర్తప్రసాదాలు అందుకోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ కోరింది.

ఆత్మ వారి సౌజన్యంతో రామసముద్రంలో పట్టు రైతులకు అవాహన సదస్సు

రామసముద్రం, జూలై 1, మనం న్యూస్: మండలం లో ఉన్న అగ్రికల్చర్ ఆఫీస్ నందు శనివారం పట్టు పరిశ్రమ శాఖ కు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సిరికల్చర్ రామ్మోహన్, సాంకేతిక సేవ కేంద్ర అధికారి అయిన కేయండి రసూల్ , అదేవిధంగా జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిలుగా రావడం జేరిగినది. పట్టు రైతులకు మరియ మల్బరీ మొక్కలు నాటిన రైతులతో మాట్లాడుతూ పట్టు ప రిశ్రమ మిగతా పంటలతో పోలిస్తే రైతుకు ఎంతో లాభదాయకమ ని,అదే విదంగా పట్టు పరిశ్రమ శాఖ తరపున మన రాష్ట్రప్రభుత్వం అందించే పథకాలు, సబ్సిడీలు మరియు ఎన్ ఆర్ జి ఈ ఎస్ నుండి రైతుకు వచ్చేలబ్ది గురించి రైతులకు వివరించడం జరిగింది. అదే విధంగా మన రామసముద్రం లో బైవాల్టిన్ పట్టు గుళ్ళు పండిస్తున్న రైతులు గుళ్లను మార్కెట్ కు తీసుకొని వెళ్ళినప్పుడు వారికి రావలసిన కేజీకు అదనంగా 50 రూపాయలు సకాలంలో ఇవ్వడం లేదు అది సకా లంలో ఇవ్వాలి అని కోరడం జేరిగినది . అనంతరం ఈ కార్యక్రమం లో పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు ఏడిఎస్ రామ్మోహ న్,సిరి కల్చర్ ఆఫీసర్లు కే ఎం డి రసూల్ ,టి ఓ రమణ, రామసముద్రంకు చెందిన ఆర్బికే స్టాఫ్ అయిన పట్టు సహాయకులు సోమశేఖర్ , ప్రీత మ్ ,రేష్మ,కళావతి, రేవతి, వాణి, స్వప్న, వరలక్ష్మి, రోజా ,హరిబాబు మ ,దు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారనికే సురక్ష క్యాంప్ కార్యక్రమం

• చెంబకూరు, మినికి గ్రామసచివాలయాల్లో సురక్ష క్యాంప్

రామసముద్రం, జులై 1, మనం న్యూస్: సమస్యల పరిస్కారనికే సురక్ష కార్యక్రమం.రామసముద్రం మండలం,చెంబకూరు,మినికి గ్రామ సచివాలయాల్లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులుమరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో సర్పంచ్ రమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసీల్ధార్ దైవరాజన్ ,ఎంపిడిఓ నారాయణ స్వామిమరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టి అనేక విప్లవ విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని అన్నారు. ఇందులో భాగంగానే అర్హులై ఉండి సంక్షేమ పథకాలు రాని వారి కోసం గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని, 11 రకాల సేవలను ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా, ఆధారాలకు అనుగుణంగా మొత్తం పంచాయతీలో 1343 ఇండ్లకు గాను 1143 ఇండ్లను సర్వే చేయడం జరిగిందని. నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్హులు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందాలని మంచి మనసుతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్,సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి మరియు గంగాధర్ నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ నందా రెడ్డి,జిల్లా సురక్ష కార్యక్రమం కోఆర్డినేటర్ కృష్ణ మూర్తి, ఉప సర్పంచ్ నాగరాజ స్వామి,ఎంపీటీసీ, ఆర్ బి కే చైర్మన్ కృష్ణమూర్తి, మండల కో ఆప్షన్ సభ్యుడు షంషీర్ అలీ, సచివాలయ కన్వీనర్లు శ్రీనివాసులు, బషీర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజేష్,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కాపల్లి సర్పంచ్ తిప్పరాజు,దిగుపల్లి రాజన్న, నడుంపల్లి ఎంపీటీసీ రెడ్డప్ప,వార్డ్ మెంబర్ ఆది, దండువారిపల్లి చంద్రశేఖర్, ఆర్ఐ నాగరాజు, పంచాయతీ కార్యదర్శిలు, వీఆర్వోలు, వీఆర్ఏలు,సచివాలయ సిబ్బంది, గృహసారథులు, పోలీస్ శాఖ వారు, వాలంటీర్లు, విద్యుత్ శాఖ వారు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

తిరుపతి, జూలై 1, మనం న్యూస్: .శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) డాక్టర్స్ డే సందర్భంగా శనివారం సి.రామాపురం గ్రామం, రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లాలోని శ్రీబ్రహ్మర్షి ఆశ్రమం వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరం విజయవంతంగా నిర్వహించినట్లు మెడికల్సూపరింటెండెంట్ డావ రామ్ తెలియజేశారు. ఈ సందర్భంగా కార్జియాలజి ప్రొఫెసర్ డావ వనజాక్షమ్మ మాట్లాడుతూ భారతరత్న డావ బి.సి.రాయ్ వైద్య విద్యారంగంలో రాజకీయ రంగంలో యువతను ప్రోత్సహించడానికి అనేకకార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, డావబి.సి. రాయ్ జయంతిని పురష్కరించుకుని 1991వసంవత్సరం నుండి నేషనల్ డాక్టర్స్ డేనునిర్వహించడం జరుగుతున్నదని తెలియచేశారు. ఆరోగ్యమైన జీవన విధానం కోసం ప్రతి ఒక్కరు శారీరక శ్రమ, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలనితెలియజే శారు.పేదల కోసంఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బ్రహ్మర్షి ఆశ్రమం వారికి అభినందనలు తెలియజేశారు. వైద్య శిబిరం నిర్వహకులు చందర్ కొతారి మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమానమని,డాక్టర్స్ ప్రాణాలు నిలుపడమే కాకుండా వారు అంత కంటే ఎక్కువే చేస్తారు. పేషంట్స్ మానసిక స్థితిని బట్టివ్య వహరిస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం డాక్టర్లు దేశానికి చేసే సేవలకు గుర్తించడానికే డాక్టర్సే నిజరుపుకుంటామని పేర్కొన్నారు. అనంతరం కమ్మపల్లి పి. హెచ్.సి. డాక్టర్ రెడ్డెప్ప ఆధ్వర్యం లో సుభాష్ జైన్, చందర్ కొటారిజాతీయ వైద్యుల దినోత్సవం సంద ర్భంగా స్విమ్స్ వైద్యులు డావ వనజాక్షమ్మ, డావ వాణి ప్రియ, డావై. పవన్కుమార్, డావఎం.వి.విజ్యయ్కిష్ణ, డా నమేష్ కమత్, డావ సాయి అరుణ్, ఎల్. వెంకటేష్, డావ చందుప్రియ, డావచందన సుష్మా, డావ పవిత్ర, డావకె.పూజలను కూడా సన్మానించడం జరిగింది.

సొంత గూటికి శ్రీనివాసులు

రామసముద్రం, జులై 1, మనం న్యూస్: రామసముద్రం మండలం, చెంబకూరు పంచాయతీ, దిగువపల్లి గ్రామానికి చెందిన నీరుగట్టి శ్రీనివాసులు తండ్రి నీరు గట్టి గోపాల్ అతను తిరిగి తన సొంత గూటికి రావడం జరిగింది. గత నెలలో కొంతమంది టిడిపి పార్టీకి చెందిన చంబకూరు నాయకులు పార్టీ మారుతున్నట్లు పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. తను సబ్ స్టేషన్కు సొంత పనిమీద వెళ్లినప్పుడు తను పార్టీ మారుతున్నట్లు తన ప్రమేయం లేకుండానేతనను మభ్యపెట్టి పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నందు భాగంగా నేను తిరిగి తన సొంత పార్టీ వైఎస్ఆర్సిపిలోకి వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని శ్రీనివాసులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు స్వామి,అభివృద్ధి కమిటీ సభ్యుడు జి కె చంద్ర, మండల కో ఆప్షన్ సభ్యుడు షంషీ ర్ అలీ, ఆర్ బి కే చైర్మన్ కృష్ణమూర్తి, సచి వాలయ కన్వీనర్లు శ్రీ నివాసులు మరియు బషీర్, దండువారిపల్లి చంద్రశేఖర్, వార్డు మెంబర్లు చంద్ర, ఆ ది మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు యుపిఎస్సి ఉద్యోగ పరీక్షలు

తిరుపతిటౌన్, జూన్ 01, మనం న్యూస్ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్స్ అకౌంట్ ఆఫీసర్స్ / ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఉద్యోగాలకు ఈనెల 2వ తేది పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి కోదండరామిరెడ్డి సూచించారు. శనివారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో యుపిఎస్సి పరీక్షల నిర్వహణపై యుపిఎస్సి డిప్యూటి సెక్రటరీ రాజ్ కుమార్ వర్షన్, పర్యవేక్షణ అధికారులు, చీఫ్ సూపర్నెంట్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో తిరుపతి లో 8 పరీక్ష కేంద్రాలలో ఉదయం సెషన్లలో 9.30-11.30 గం.లు 3792 మంది, మధ్యాహ్నం 2.00-4.00 సెక్షన్లో 3953 మంది పరీక్షలు రాయనున్నారని అన్ని ఏర్పా ట్లు పూర్తి కావాలని అన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరా యం లేకుండా విద్యుత్ శాఖ, అభ్యర్థుల కు రవాణా సౌకర్యం ఏపీఎ స్ఆర్టీసీ చూడాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీరు, ఫస్ట్ ఎయిడ్ వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ స మీక్షలో విద్యుత్ శాఖ శ్రీనివాసులు, ఆర్టీసీ డిఆర్ నాయుడు, పోస్టల్ డిపార్ట్మెంట్ లోకనాథం పోలీస్ డిపార్ట్మెంట్ చంద్రశేఖర్, విధులు కేటా యించిన తహసీల్దారులు, డిప్యూటీ తహసీల్దారులు పాల్గొన్నారు. పరీక్ష కేంద్రాల వివరాలు:50006- ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్, 50001- శ్రీ పద్మావతి ఉమెన్స్ జూనియర్ కళాశాల వింగ్ఏ, మరి యు 50002 - వింగ్ బి, 50003- శ్రీ పద్మావతి ఉమెన్స్ పీజీ మరి యు డిగ్రీ కళాశాల వింగ్ ఏ, 50004 -వింగ్ బి, 50011- శ్రీ గోవిం దరాజస్వామి ఆరట్స్ కళాశాల, 50019- ఎస్ వి ఆరట్స్ కళాశాల వింగ్ బి , మరియు 50018 వింగ్ బి

టిడిపి మహిళా నేత అనారోగ్యంతో మృతి

రామకుప్పం, జూలై 1, మనం న్యూస్ : రామకుప్పం మండలం ఉన్సీగానిపల్లి గ్రామపంచాయితీ మరవూరు గ్రామం తెలుగుదేశం పార్టీ నేత మునిలక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు మునిలక్ష్మమ్మ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేతడంతో ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరుపున 10 వేలు ఆర్థికసహాయం అందించారు ఈ కార్యక్రమంలో ఉన్సిగానిపల్లి గ్రామపంచాయితీ మాజీ సర్పంచులు ఆర్.కెరామమూర్తి, మహాదేవి జయశంకర్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి షణ్ముగాం రామలింగం మహహేంద్రనాయుడు మనేస్ నాయు డు సుభాష్ చలపతి నవీన్ హరి జయ మునేప్ప సుబ్బన్న మునిరత్నం పార్టీనేతలు పాల్గొన్నారు.

సురేష్బాబును కలసిన రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శి గని

కుప్పం, జూలై 1, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీకి సంబంధించిటీడీపీ నాయకులు డాక్టర్ సురేష్ బాబు గారిని రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి గని వుల్లా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసినారు . ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సద్గురు శ్రీ యోగి నారాయణ స్వామిని దర్శించుకున్న బలిజలు

కుప్పం, జూలై 1, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంభందించిసద్గురు శ్రీ యోగినారాయణ స్వామి ట్రస్ట్ అధ్యక్షుడు పెద్దలు ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ బలిజలు అందరూ కలిసి చిక్బల్లాపూర్ జిల్లా చింతామణి తాలూకా కైవరా గ్రామంలో వెలిసిన సద్గురు శ్రీ యోగినారాయణ స్వామి మఠం పుణ్యక్షేత్రం దర్శించుకున్నారు.

కృష్ణమనాయుడు కుంట పనులు త్వరగా పూర్తి చేయాలి

- మేయర్ శిరీష, కమిషనర్ హరిత ప్రాచీన ప్రదేశాలను రక్షించుకోవాలి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి కార్పొరేషన్, జూలై 1, మనం న్యూస్ : తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో వున్న పురాతన కృష్ణమనాయుడు కుంట ఆధునికరణ పనులను త్వరగా పూర్తి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రాచీన ప్రదేశాలను రక్షించుకొని, ఆధునికరించి భవిష్యతరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై వున్నదని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. శనివారం చెన్నారెడ్డి కాలనీలోని కృష్ణమనాయుడు కుంట ఆధునికరణ పనులను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి,

ముద్రనారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీలోని పూరతన కుంట పూర్తి స్థాయిలో పాడైపోయి శిధిలావస్థకు చేరుకోవడంతో శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డికి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు విజ్ఞప్తి చేయడంతో, పాత కట్టడాలను సంరక్షించు కోవాలనే దృక్పథంతో ఎమ్మెల్యే భూమన సూచనలతో ఈ కుంటను ఆధునికరించి అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. పూర్తిగా పాడైపోయిన కుంటను మొదటి దశలో ఓక ఆకృతిలో తీసుకురావడం జరిగిందని, మలిదశ పనుల్లో కుంట చుట్టూ ప్రహరి గోడలు నిర్మిం చడం, కుంట లోపలి వైపు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయడం, పచ్చదనం పెంపొందించడం, లైటింగ్ పనులు చేపట్టడం, రెయిలింగ్ నిర్మించడం జరుగుతుందన్నారు. పనులను వేగవంతం చేసి త్వరలో చెన్నారెడ్డి కాలని కృష్ణమనాయుడు కుంటను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుణిత, రామస్వామి వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, బొగ్గుల వెంకటేష్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ గోమతి పాల్గొన్నారు.

సచివాలయాల జేసిఎస్ ఇన్చార్జిగా మల్లికార్జున్ గౌడ్ నియమకం

శ్రీకాళహస్తి, జూలై 1, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణ, గ్రామ సచివాలయాల జేసీ ఎస్ ఇంచార్జిగా తిరుకాల మల్లికార్జున గౌడ్ నియామకం అయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జేసిఎస్ మండల ఇన్చార్జిలను నియమించింది. కేంద్ర పార్టీ కార్యాలయము ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించారు. శ్రీకాళహస్తి పట్టణం, తిరుపతి కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని 39 మండలాలకు జేసిఎస్ మండల ఇన్చార్జిలను నియమించింది.ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ తిరుకాల మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ,ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి జేసిఎస్ పట్టణ ఇన్చార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను, కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను, విధి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. తనకు పదవి రావడానికి ముఖ్య కారకులైన వైయస్ జగన్మోహన్ రెడ్డికి, శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి, బియ్యపు పవిత్ర రెడ్డి కి, శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్సీపీ ముఖ్య నాయకులకు, జేసిఎస్ ఇన్చార్జిలకు, గృహసారధిలకు, ముస్లిం మైనార్టీ నాయకులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులకు, మహిళా నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి

కురబలకోట, జులై 1, మనం న్యూస్ : కురబలకోట మండలంలోని అంగళ్లు, ముదివేడు గ్రామ సచివాలయాల్లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పోరెడ్డి విశ్వా రెడ్డి,ముదివేడు లో రాయల్ బ్రదర్స్ ఎం ఫిరోజ్ ఖాన్ ఎం అంజద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టి అనే క విప్లవ విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని అన్నారు. ఇందులో భాగంగానే అర్హులై ఉండి సంక్షేమ పథకాలు రాని వారి కోసం గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని, 11 రకాల సేవలను ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందాలని మంచి మనసుతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. బైసాని చంద్రశేఖర్ రెడ్డి ఎంపీపీ దస్తగిరి, సర్పంచ్ సహనాజ్ బేగం,తహసిల్దార్ భీమేశ్వరరావు పాల్గొన్నారు తదితరులు

టీటీడీకి రూ.22.90 లక్షలు విలువైన మహేంద్ర వాహనం విరాళం

తిరుమల,జూలై 1, మనం న్యూస్: తిరుమల శ్రీవారికి మహేంద్ర ట్రాక్టరు డివిజన్ ప్రెసిడెంట్ హెమంత్ సిక్క శనివారం రూ.22.90 లక్షల విలువైన ఒక మహేంద్ర ఎక్స్ యువి 700 వాహనంను విరాళంగా అందజేశారు. శ్రీవారి ఆలయం ఎదుట పూజలు నిర్వహిం చి, వాహనాల రికార్డులను ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ జానకిరామిరెడ్డి, మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నారాయణను కలిసిన టిడిపి మాజీ ఎమ్మెల్యే

తిరుపతి, జూలై 1, మనం న్యూస్ : నారాయణ విద్య సంస్థల అధినేత డాక్టర్ పొంగూరు నారాయణను కలసిన తిరుపతి టిడిపి ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ మర్యాదపూర్వకంగా శనివారం కలసి నెల్లూరు పర్యటనలో భాగంగా నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జి మరియు నారాయణ సంస్థల అధినేత నారాయణ తో నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ కార్యాచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బంగారుపాలెం, జూలై 1, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు మన జిల్లా పెద్దన పుంగునూరు శాసనసభ్యులు మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాల మేరకు మన పూతలపట్టు సభ్యులు ఎంఎస్ బాబు శనివారం బంగారుపాలెం మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయము 1. స్థానిక సర్పంచ్ ఎంబి ఉమాదేవి కృష్ణమూర్తి వారి ఆధ్వర్యంలో దువా పత్రములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చెప్పండి ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కిందని అన్నారు. అలాగే అధికారులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే విధంగా ముందుండే విధంగా చూడడమే అధికారుల బాధ్య తని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజకవర్గం పరిశీలకుడు ఎం.వి కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్రములో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కినది అన్నారు. ఏ రాష్ట్రంలో చేయని విధముగా ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగ

న్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ పథకంతోపాటు ప్రతిని ధిపాధనకి పథకాలు అందే విధముగా అధికారులు ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. జడ్పిటిసి సోమశేఖర్. ఎంపీటీసీలు ఉషా వరదయ్య. వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు అక్కా చెల్లెలు పలువురు పాల్గొన్నారు.

స్వామి వారి దేవస్థానంలో ధర్మ కర్తల మండలి సమావేశం

కాణిపాకం, జూలై 1, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, మరియు కార్యనిర్వాహ ణాధి కారి వెంకటేశు , అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమా వేశం నందు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన చర్చించారు, ముం దుగా 18 ఎకరాల 60 సెంట్లు భూమిని దేవస్థానికి ఇచ్చిన సందర్భంగా దీనికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డికి మరియు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబుకి జిల్లా కలెక్టర్‌కి చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు, నూతనంగా నిర్మిస్తున్న లడ్డు పోటు భవనాన్ని ఆగస్టు లోపల అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందు

లు లేకుండా సులువుగా స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు, జూన్ నెల ఆదాయ వెయ్య ములు, ఇంకా వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నరసింహుల శెట్టి, మారు తీశ్వరరావు, ప్రమీల, రామ సుబ్బమ్మ, వెంకటరమణమ్మ, సుబ్బ లక్ష్మమ్మ, ఎక్స్‌అఫ్సియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ఎస్వి కృషా రెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధ వరెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు రవి, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

మదనపల్లి క్రైమ్, జులై 1, మనం న్యూస్ : ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని బుగ్గ కాలువకు చెందిన నరసింహులు (23) సిటిఎం రోడ్డులోని ఎస్టేట్ లో కాపురం ఉంటున్నాడు. పూజారిగా పనిచేస్తున్న నరసింహులు ఒంటరి జీవితం పై విరక్తి చెంది, బుగ్గ కాలువ సమీపంలోని రంగారెడ్డి బావి దగ్గర అల్ల నేరేడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు అనంతరం. జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వెంకటేష్ తెలిపారు.

పేదల సంక్షేమం కొరకే తెదేపా మ్యానిఫెస్టో

- టీడీపి నేత కొండ్రెడ్డి

ములకలచెరువు, జూలై 1, మనం న్యూస్: పేదల సంక్షేమం కొరకే తెదేపా మొదటి విడత మ్యాని ఫెస్టో విడుదల చేసిందని తంబళ్లపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు కొండ్రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాట్నగల్లు తోకల వారి పల్లి అనంతాపురం తదితర గ్రామాల్లో పర్యటించారు.కార్యకర్తలు ధైర్యంగా వై కా పా అరాచకాలపై పోరాడాలన్నారు.తెదేపా జాతీయ అధ్యక్షుడు ప్రకటించిన సంక్షేమపథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతి గడపలో తెదేపా చేపట్టే కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, హరీష్ టైలర్ రమణ ఆర్‌టిఐ తాలూకా అధ్యక్షుడు ఆదినారాయణ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

శ్రీకాళహస్తి, జూలై 1, మనం న్యూస్ : డాక్టర్స్ డే సందర్భంగా శనివారం ఏంజిఏం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని ఈదులగుంటలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య వైద్య శిబిరంలో దాదాపు 100 మంది పాల్గొని వారికి కావలసిన వైద్య సలహాలు తీసుకున్నారు. ఏం జి ఏం హాస్పిటల్స్ డాక్టర్ లు వివేక్ చైతన్య. శివ కిషోర్ యాదవ్ (జనరల్ మెడిసిన్), ఉమా మహేశ్వర్ రావు (చిన్న పిల్లల వైద్య నిపుణులు), అర్చన (పంటి సంబంధిత వైద్య నిపుణులు), పవన్ కుమార్ తమ వైద్య సలహాలు, సూచనలు తెలియ చేశారు. ఈ వైద్య శిబిరంలో మందులు ఉచితంగా ఇవ్వడమే కాకుండా పరీక్షలు కూడా చేశారు. ఆసుపత్రి డైరక్టర్ మయూర్ మాట్లాడుతూ 2018 వ సంవత్సరంలో ఎంజీఎమ్ ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించామని ఇప్పుడు ఈదులగుంటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం ఎంతో ఆనందంగా

ఉందన్నారు. అత్యవసర వైద్య సేవలకు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కామేష్, సభ్యులు, సిపిఎం జిల్లా కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

మండలంలో ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమం

శాంతిపురం, జూలై 1, మనం న్యూస్ : జగనన్న సురక్ష కార్యక్రమం భాగంగా మండలంలో శనివారం అధికారులు నేతలు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని కెనమాకులపల్లి 1-2, సచివాలయాలలో నిర్వహించారు.జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవలకు సంబంధించి ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ధ్రువపత్రాలు అందించనుంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా మండల ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందని గతంలో తమకు సంబంధించిన ప్రతి ధృవపత్రానికి మీ సేవకు లేకపోతే ఆన్లైన్ సెంటర్ కు వెళ్లి పడిగాపులు కాచి జనం వాటిని తెచ్చుకునే వారన్నారు. కానీ ప్రస్తుతం తమ చెంతకే అన్ని ధ్రుపత్రాలు అందేలా జగనన్న ప్రభుత్వం చర్యలు చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలనలో ప్రతి వ్యక్తికి సంక్షేమం అభివృద్ధి చేరుకోవాలని అందులో భాగంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కూడా ప్రజల సమస్యలను తీర్చాలని భావించి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఏ కష్టం రానివ్వకుండా కంటికి రెప్పలా చూసుకొనే ముఖ్యమంత్రి ఉండడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు. గతంలో పాలకుల పట్ల ప్రజలు విసిగి వేసారి పోవడంతో వాటన్నిటికీ చెక్ పెడుతూ జగనన్న మార్కు పాలనలో దేశవ్యాప్తంగా అత్యుత్తమ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరుగాంచారు అన్నారు. కాగా ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజలకు తొలి రోజు కుల ధృవీకరణ పత్రా లు-506, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 409, బియ్యం కార్డులు 15, ఆధార్ మొబైల్ నెంబర్ లింక్-13 కుటుంబ సభ్యుల ధ్రువ పత్రాలు 13, జనన మరణ ధ్రువపత్రాలు 3, హౌస్ హోల్ మ్యా పింగ్ 4, మొదలైన ధృవపత్రాలు మొత్తంగా 851 మందికి అందించారు. కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అ ,దికారి చిన్నారెడ్డి, మండల స్థాయి ప్రత్యేక అధికారి రమణా రెడ్డి, ఎంపీడీవో ఏఎస్ హేమామాలిని మండల తహశీల్దార్ ఏ నర్సింహులు,స్థానిక సర్పంచ్ ఏవి జయరామ్, వైస్ ఎం పి పి లు, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, ఎం పి టి సి లు, పం చాయతీ కార్యదర్శులు అశ్వత్ నారాయణ, హరీష్ కుమార్ సచి వాలయ సిబ్బంది తిమ్మోజీ, ప్రవీణ్, ఆరిఫ్, సురేష్, స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా గొల్ల నరసింహయాదవ్ జన్మదిన వేడుకలు

రేణిగుంట, జూలై 1, మనం న్యూస్: తిరుపతి పార్లమెంట్ కార్యాలయానికి పెద్దఎత్తున పార్టీశ్రేణులు పాల్గొని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత రామాయాదవ్, వీ.క్రిష్ణ యాదవ్ ఆధ్వర్యంలో 2వ, డివిజన్,లక్ష్మిపురం సర్కిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాల, దుశ్శాలువలతో సన్మానించి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీసీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ బియల్ సంజయ్, ఊకావిజయకుమార్ ,రామమూర్తి రాయల్, రాష్ట్రపంచాయితీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ,నగర అధ్యక్షులు వట్టిగుంటశంకరనారా యణగారు, రాష్ట్రకార్యదర్శి బిజి కృష్ణ యాదవ్, జిల్లాకార్యదర్శి అమ్మగుంట యశ్వంత్ రెడ్డి, ,చేజర్ల మనోహరాచారి, ముని రామయ్య, రుద్రకోటి సదాశివం,చింతాచెంగయ్య, వేణుగోపాల్ నాయు డు,శాంబోలు హరినాథ్, గిరీష్ కుమార్,మురళి,

సుబ్రహ్మ ణ్యం, శంకర్ యాదవ్ (సుబ్బు) గంధంబాబు, మునిక్రిష్ణ, నీలిమ తదితరులం దరూ దుశ్శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచుకొన్నారు తెలుగుదేశంపార్టీ శ్రేణులు వంశీ,ప్రస న్న, రాజేష్ ,సురేష్, దోనీ, అశోక్, రాజా, మాలిక్, నానీ, వెంకీ, కుమార్, బాలాజీ, నంద,పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి ఎనిమిది లక్షలు విరాళం

కాణిపాకం, జూలై 1, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం శాశ్వత నిత్య అన్నదానానికి విరాళం - 8,00,000/- రూపాయలు, శ్రీ గుమ్మడి సుధీర్ గారు, వారి కుటుంబ సభ్యులు విజయవాడ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి గారు మరియు ఈ.వో వెంకటేశు.

కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని కార్యాలయ భవనాల ఆధునీకరణకు చర్యలు

- రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్

కర్నూలు సిటీ, జులై 1, మనం న్యూస్ : కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్యాలయ భవనాల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ వెల్లడించారు. శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలను మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ జిల్లా కలెక్టర్ డా.జి.సజనతో కలిసి పరిశీలించారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆధునీకరణ అంశంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ వేణుగోపాల్ కలెక్టరేట్ ఆధునీకరణను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కనుగుణంగా కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను నిర్మించడం జరిగిందని, ప్రస్తుతం, జిల్లా విభజన నేపథ్యంలో అవసరానికి అనుగుణంగా భవనాలను ఆధునీకరించే విధంగా డిజైన్ తయారు చేయాలని ఆర్కిటెక్ట్ కు సూచించారు. కలెక్టరేట్ ముందు భాగాన్ని, సునయన ఆడిటోరియం ను అందంగా, ఆకర్షణీ యంగా తీర్చి దిద్దాలని సూచించారు. శిధిలమైన భవనాలను తొలగించి ఓపెన్ స్పేస్ ఉండేలా చూడాలన్నారు. వాష్ రూమ్స్ బాగుండాలని సూచించారు.. మరమ్మతులు చేసిన తర్వాత ఆయా కార్యాలయ అధికారులు వారి

కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకనుగుణంగా

ప్రత్యేకమైన ఎస్ఓపి అమలు చేయాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి చొరవతో కలెక్టరేట్ భవనాల ఆధునీకరణ చేసే అవకాశం లభించిందని, అందుకు మంత్రికి కలెక్టర్ కతజ్ఞతలు తెలిపారు. మంత్రి సూచనలకు అను గుణంగా ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్ ను మరి కొంత మార్పులతో రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, కలెక్టరేట్ కాంప్లెక్స్ లో ఉన్న కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందటమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శిల్పా

మహానంది, జులై 1, మనం న్యూస్ : ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైల నియోజకవర్గపు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మహానంది మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో శని వారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఉండి ఏ ఒక్కరు ప్రభుత్వ సేవలు అందలేదని, లబ్ధి పొందలేదని చెప్పే అవకాశం ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అర్హులను గుర్తించి పథకాతో పాటు వారికి కావల్సిన పెన్షన్ కావాలన్నా, రేషన్ కావాలన్నా నేరుగా ఇంటికే తీసుకు వచ్చే గొప్ప వాలంటీర్ వ్యవస్థను తీసుకొని వచ్చారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే ఈ వ్యవస్థలో కులం, మతం చూడకుండా లబ్ధి చేకూరేలా చూస్తున్నామన్నారు. ఒక్క రూపాయికూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, వివక్షకు తావు లేకుండా పార దర్శకంగా పారసేవలు అందించడం ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గపు సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి, ఎంపిడిఓ శివనాగ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ పత్తి శ్రీనివాసులు, జెడ్ పిటిసి మహేశ్వర రెడ్డి,ఏ ఓ నాగేశ్వర రెడ్డి, ఎంఇఓ రామసుబ్బయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ మనోహర్, ఉపసర్పంచి బండి రమణయ్య, విద్యుత్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్, విఆర్ఓ చలమ య్య, పంచాయితీ సెక్రటరీ సుమాంజలి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మహానంది, జులై 01, మనం న్యూస్ : మహానంది మండల పరిధిలోని సూర్య నంది ఆర్చి గేటువద్ద వాహనాలను తనిఖీ చేపట్టినట్లు ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు.ఆయన వెంట పోలీసులు వున్నారు.

విజయబాబు సేవలు మరువలేనివి

నంద్యాల ప్రతినిధి, జూలై 1, మనం న్యూస్ : భారతదేశ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణానికి మర్చిపోలేని సేవలు చేసిన, శ్రీకర్ హాస్పిటల్, డాక్టర్ విజయబాబుకు, డాక్టర్ జావిద్ హుస్సేన్ లకు, డాక్టర్స్ డే సందర్భంగా, నంద్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య డాక్టర్ లకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. శ్రీకర్ హాస్పిటల్ స్టాఫ్ కు స్వీట్లు పంపిణీ చేశారు.గత పది సంవత్సరాలుగా చేస్తున్న సేవను దాసరి చింతలయ్య కొనియాడారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నూతన మెడికేర్ హాస్పిటల్ పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.నంద్యాల కాంగ్రెస్ కార్యకర్తలు, జాతీయ వైద్యులు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించ ుకొని, నూతన మెడికేర్ హాస్పిటల్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి చింతలయ్య, ట్రెజరర్ ప్రసాద్, సుబ్బయ్య, జాకీర్, కష్ణ, శివారెడ్డి మొదలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా సుంకేసులను అభివృద్ధి చేయండి

- డా.జి.సృజన

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్: సుంకేసులను పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం అధికారి విజయను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం సుంకేసుల గ్రామంలో నిర్మాణంలో ఉన్న టూరిజం భవన నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుంకేసుల ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అందుకు గాను నిర్మాణంలో ఉన్న టూరిజం రెస్టారెంట్ పనులను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బోటింగ్ క్లబ్, ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. అందుకుగాను పనులను నెలల వారీగా ప్రణాళిక వేసుకొని విభజించుకొని పనులు పూర్తి చేయాలన్నారు. భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా డ్యాం కు ఇంకొక వైపు శ్రీ రంగస్వామి ప్రసిద్ధ దేవాలయం ఉన్నదని చాలా ప్రాంతాల నుంచి ప్రజలు దర్శన నిమిత్తం వస్తుంటారని టూరిజం అధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి విజయ, ఎంపిపి వేంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల మహిళలకు మత్స్య శాఖ ద్వారా చేయూత

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్: పొదుపు సంఘాల మహిళలు మత్స్య శాఖ ద్వారా లబ్ది పొంది ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ఫిష్ కియోస్క్ యూనిట్ ద్వారా వారిని ప్రోత్సహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సజన తెలిపారు. శనివారం సుంకేసుల గ్రామంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు సబ్సిడీతో ఏర్పాటు చేసిన ఫిష్ కియోస్క్ యూనిట్ ను సెర్ప్ సిఈఓ ఏఎండి.ఇంతియాజ్, జిల్లా కలెక్టర్ డా.జి.సజనతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుంకేసుల గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా పది లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఫిష్ కియోస్క్ యూనిట్ ను పొదుపు సంఘాల మహిళల ఉపాధి కోసం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫిష్ కియోస్క్ యూనిట్ ఏర్పాటుకు గాను పొదుపు సంఘాల మహిళల సభ్యులు సొసైటీగా ఏర్పడడంతో వారికి మత్స్య శాఖ నుంచి 60 శాతం సబ్సిడీ ఇవ్వడంతో పాటు, లబ్దిదారుల వాటా 40 శాతం ఉంటుందన్నారు. వీరికి ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్ ద్వారా 35 శాతం ఆర్థిక సాయం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఫిష్ కియోస్క్ యూనిట్ ద్వారా తాజా చేపలతో పాటు చేప ఉత్పత్తులు కూడా విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ఎంపిపి వేంకటేశ్వరమ్మ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి వెంకట సుబ్బయ్య, మత్స్య శాఖ అధికారి శ్యామల, స్త్రీ సొసైటీ అధ్యక్షులు సునీతమ్మ, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌కు

జడ్ ప్లస్ భద్రత కేటాయించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

- ఆజాద్‌పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, శిక్షించాలి
- ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వెంకటాద్రి

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్ : స్థానిక కలెక్టరేట్ ఎదుట ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ధర్నా చేయబడుతున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వెంకటాద్రి పిలుపునిచ్చారు. సందర్భంగా జిల్లా కన్వీనర్ల వెంకటాద్రి మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య ఆదేశాల మేరకు ధర్నా నిర్వహిస్తు నట్లు ఆయన తెలిపారు. మతోన్మా దంతో బుసలుకొడుతున్న దేశంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షణకు, కుల అణిచివేతను వ్యతిరేఖిస్తూ భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ అనతికాలంలోనే దేశ వ్యాప్తంగా దళిత బహుజనులను సంఘటిత పరుస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖంగా ఉద్య మిస్తున్న తరుణంలో మనువా దంతో కొట్టుమిట్టాడుతున్న బిజెపి పార్టీ ఆజాద్ పోరాటాన్ని జీర్ణించు కోలేక అడ్డదారిలో అంతమొం దించాలనే ఉద్దేశంతో కాల్పులకు తెగబడటం సిగ్గుచేట న్నారు.కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కు జడ్ ప్లస్ భద్రత కల్పించాలని, అలాగే కాల్పులకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మునిసిపల్ హైస్కూల్‌లో గెట్ ఇన్ టు రగ్బీ

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్ : దామోదరం మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్స్‌లో విద్యార్థులకు ''గెట్ ఇన్ టు రగ్బీ'' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో బాలబాలికలు పాల్గొని రగ్బీ సాధన ఎలా చేయాలనే దానిపై ప్రదర్శన నిర్వహించారు. అండర్ 11, 14 అండర్ 17, జూనియర్, సీనియర్ విభాగంలో ప్రతి సంవత్సరం పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

సీనియర్ రగ్బీ క్రీడాకారులు నాగ శ్రీనివాసులు, శ్రీకాంత్ సురేంద్రలు ప్రదర్శనతో నిర్వహించారు. నాగ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు సాధన చేసి రగ్బీ క్రీడాకారులుగా మున్సిపల్ హై స్కూల్ క్రీడాకారులు రాణించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి సుధీర్, కేర్ టేకర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్ : కర్నూలు జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఆర్ఆర్ హాస్పిటల్ నందు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, బీసీ నాయకుడు భావితరాల ప్రధానమంత్రి అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు కేక్ కటింగ్ చేయడం జరిగింది. అలాగే రక్తదాన కార్యక్రమం చేయడం కూడా జరిగింది. అలాగే జూన్ 9న శ్రీ కీర్తిశేషులు నేతాజీ మూలయం సింగ్ యాదవ్ విగ్రహం ఆవిష్కరణ గుంటూరు విజయవాడ మధ్యలో టోల్గేట్ సమీపాన ఆవిష్కరించడం జరుగుతుంది. ఆవిష్కరణ తర్వాత నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న స్థలంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ మీటింగ్ కు సంబంధించి వాల్ పేపర్స్ రిలీజ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు గౌతమ్ కష్ణ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ యాదవ్ సీనియర్ యాదవ సంఘాల నాయకులు సేశపనియాదవ్, అయ్యన్న యాదవ్, శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ , ఆర్ఆర్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బలమద్దయ్యయ్య, డాక్టర్ రాహుల్ రఘు యాదవ్, నాగరాజు యాదవ్, నందికొట్కూరు నియోజకవర్గం నాయకులు పగిద్యాల మధుయాదవ్, లెక్చరర్ నాగేశ్వరరావు యాదవ్ డోన్ బాలు యాదవ్, ఆర్ఆర్ హాస్పిటల్ మేనేజర్ శ్రీధర్ యాదవ్, బీసీ యాదవ సోదరులు పాల్గొనడం జరిగింది.

ప్రజల వినతుల పరిష్కారానికై జగనన్న సురక్ష కార్యక్రమం

మంత్రాలయం, జులై 01, మనం న్యూస్ : ప్రజల వినతులను సంతప్తి స్థాయిలో పరిష్కరించడానికై జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని మంత్రాలయం వైకాపా మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇన్చార్జి విశ్వనాథరెడ్డిలు అన్నారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగరెడ్డి, రాంపురం రెడ్డి సోదరులు ఆదేశాల మేరకు చిలకలడోణ, కల్లుదేవ కుంట గ్రామాల్లోని సచివాలయం దగ్గర జగనన్న సురక్ష కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచి వాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్యాంపులో అందే వినతులను అత్యంత వేగంగా పరిష్కరించే లక్ష్యంతోనే మన ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, గ్రామంలో ఎటువంటి సమస్యలైనా ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఇన్ కామ్, క్యాస్ట్, మ్యారేజ్ తదితర సర్టిఫికెట్లను ప్రజలకు అందించారు. కల్లుదేవకుంట గ్రామంలో 130 వినుతులకు గాను 100 విన్నతులను తక్షణమే పరిష్కరించామని ఎంపీడీవో మని మంజరి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, ఎస్సై వేణుగోపాల్ రాజు, వైకాపా నాయకులు విఖ్యాత్ రెడ్డి, రాఘవేంద్ర చారి, ఆయా సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటరీలో పాల్గొన్నారు.

శీలం భాస్కర్ నాయుడుపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

మహానంది, జులై 01, మనం న్యూస్ : న్యాయవాది శీలం భాస్కర్ నాయుడు పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టమైన చర్యలు తీసుకోవాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు శనివారం డిమాండ్ చేశారు. డోన్ పట్టణంలో న్యాయవాద వత్తిలో కొనసాగుతున్న శీలం భాస్కర్ నాయుడు పై జరిగిన దాడిని బీసీలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు. న్యాయవాద వత్తిలో కొనసాగుతూ ఉచిత న్యాయ సలహాలు ఇస్తూ ఎంతోమంది పేదలకు ఉచిత న్యాయ సేవ చేసుకుంటూ డోన్ పట్టణంలో తన కంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న భాస్కర్ నాయుడు పై దాడి చేయడం ఎంతో బాధాకరమైన విషయ మన్నారు.దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని వాళ్లకు శిక్ష పడేలా చేసి ఇకపై ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. భాస్కర్ నాయుడుకు చట్టపరంగా రక్షణ కల్పించాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం తరపున కోరుతున్నట్లు తెలిపారు.

ఉచిత పంటల బీమా జాబితా విడుదల

మంత్రాలయం, జులై 1, మనం న్యూస్ : 2022 ఖరీఫ్ సీజన్ కు సంబం ధించి అర్హులైన ఉచిత పంటల బీమా జాబితాను ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రంలో విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం మొత్తం వాతావరణ ఆధారిత భీమా కింద 9295 మంది రైతులగాను 22502.5 ఎకరాలకు 3కోట్ల 5లక్షల 41 వేల7వందల 70 రూపాయలు, పంటల దిగుబడి ఆధారంగా 1098 మంది రైతులగాను 1002.42ఎకరాలకు 45లక్షల 24 వేల 76 రూపాయల మంజూరైనట్లు ఆయన తెలిపారు. పత్తికి వాతావరణ భీమా కింద ఎకరాకు రూ. 1360, వేరుశనగ పంట కు ఎకరానికి 1000 రూపాయలు, దిగుబడి ఆధారిత భీమ కింద పత్తికి ఎకరాకు రూ. 2595, జొన్నలు ఎకరానికి రూ.6421, ఉల్లి ఎకరానికి రూ. 10,224 రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అర్హులైన రైతులు రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తమ పేర్లను చూసుకోవాలని సూచించారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన జగనన్న సురక్ష కార్యక్రమాలకు హాజరైన ప్రజలకు తెలిపారు. శనివారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామ సచివాల యం, కర్నూలు నగరం చల్లా కాంపౌండ్ 121వ వార్డు సచివాల యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ డా.జి.సజన పాల్గొని లబ్ధిదారులకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ లను అందజేశారు. జిల్లా కలెక్టర్ డా.జి.సజన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని హాజరైన ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలకు అందవలసిన రేషన్, పింఛన్లు తదితర ప్రభుత్వ సేవలను అందిస్తున్నారన్నారు. వ్యక్తిగత సర్వీసు సర్టిఫికేట్లను అర్హత మేరకు ఇంటి వద్దకే సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం మొదలైనందున విద్యార్థులకు అవసరమైన ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ఇంటింటికి వెళ్లి జల్లెడ పట్టే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగనన్న సురక్షను సచివాలయాల ద్వారా ప్రజల దగ్గర నుండి తీసుకొని సచివాలయాల ద్వారా 11 రకాల సేవలను ఇప్పటికే ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేసి అవసరం ఉన్న వారితో దరఖాస్తులు చేయించిన వారికి ఈరోజు మొదటి విడతగా క్యాంపు రోజున పంచలింగాల గ్రామంలో అక్షయ, శివన్నలకు కుల ధ్రువీకరణ, మాధవి, చంద్రశేఖర్ కు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అదే విధంగా తొలి రోజు సచివాలయ పరిధిలో 104 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్, 100 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నలుగురికి రేషన్ కార్డ్ హౌస్ షిఫ్టింగ్‌కు సంబంధించిన పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు నగరంలో చల్లా కాంపౌండ్ లోని సచివాలయంలో

తొలి రోజు బి.చందు, కె.అనసూయమ్మలకు ఇంటి గ్రేటెడ్ సర్టిఫికెట్స్, అలేఖ్య, కె.అమినాబి, మాధురీలకు ఆదాయ ధ్రువీ కరణ, సచివాలయ పరిధిలోని 181 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు,137 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నలుగురికి బర్త్ సర్టిఫికెట్లు, ఒక్కరికి డెత్ సర్టిఫికెట్, ఈ విధంగా మొత్తం 323 మందికి తొలిరోజు సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికి కూడా ఇంకా ఎవరికైనా సర్టిఫికెట్లు అవసరమైతే ఈరోజు దరఖాస్తు చేసుకోవాలని వారం రోజుల లోపల సర్టిఫికెట్లు అందించబడుతాయి అని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకొని ఇప్పటికీ సర్టిఫికెట్ అందకపోయి ఉంటే ఎందుకు అందలేదు అని వివరాలు కూడా ఈ కార్యక్రమం ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా మీ వద్దకే వస్తారు కావున జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నగరపాలక కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎటువంటి నగదు చెల్లించవలసిన అవసరంలేదన్నారు. సదరు టోకెన్ జనరేట్ చేసిన తదుపరి వాలంటీరు సంబంధిత కుటుంబాల వద్ద అవసరమైన దరఖాస్తులు సేకరించి ఆ వివరములను వార్డు సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్స్ కు అందచేసి అవసరమగు సర్టిఫికెట్స్ ను ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుంది. సదరు ఆన్లైన్ లో నమోదు చేసిన టోకెన్ నెంబరు వివరములను సంబంధిత ప్రజలకు అందచేసి, వార్డు సచివాలయాలలో జరుగు జగనన్న సురక్ష సభలందు అందచేసి సదరు ధవీకరణ పత్రములను ప్రజలు ఉచితముగా పొందవచ్చు అన్నారు. కార్యక్రమములో జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది వార్డు పరిధిలోని ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా పులే దంపతుల ఆశాయాలను కొనసాగించాలి

- కడివెళ్ళలో పులే దంపతుల విగ్రహ ఆవిష్కరణ..
- విగ్రహదాత నక్కలమిట్ట శ్రీనివాసులు..

ఎమ్మిగనూరు, జులై 01, మనం న్యూస్ : అప్పటి మనువాద సిద్ధాంతాన్ని తుంగలో తొక్కి... విద్య ద్వారానే అణగారిన బడుగు బలహీనవర్గాల్లో చైతన్యం తీసుకురావలనే ఉక్కు సంకల్పం తో అహర్నిశలు కషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి పులే ఆశ యాలను ప్రతి ఒక్క విద్యార్థి అబ్యసించి ఆచరణలో పెట్టి కొనసాగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంగం జాతీయ ప్రధాన కార్యదర్శి,పులే విగ్రహ దాత నక్కలమిట్ట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా ఏమ్మిగానురు నియోజకవర్గం ఎమ్మిగనురు మండలం కడివెళ్ల గ్రామం లో గల జిల్లా పరిషత్ పాటశాలలో బీసీ ల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతి రావుపులే., సావిత్రి భాయి పులే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విగ్రహాదాత నక్కలమిట్ట శ్రీనివాసులు, మహిళ ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నందిని విజయలక్ష్మి, మైనార్టీ నాయకులు మైనార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర కార్యదర్శి అన్వర్ హుస్సేన్ బాషా, గ్రామ సర్పంచ్, ముఖ్య అతిథులుగా విచ్చేసి పూలే దంపతుల విగ్రహాన్ని విగ్రహాలను ఆవిష్కరించారు ఏర్పాటు చేసిన సభకు ఇలా అత్యధిక అధ్యక్షురాలు నందిని విజయలక్ష్మి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా విగ్రహ దాత జాతీయ సంక్షేమం సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ, భారతీయ తొలి సాంఘిక సంస్కరణల పితామహుడు సామాజిక ఉద్యమకారుడు మహిలోద్ధరణకు కషిచేసిన మహనీయుడు బాలిక విద్య కోసం తొలి పాఠశాలను ఏర్పాటు చేసినటువంటి విద్యా సంఘసంస్కర్త కట్టుబాట్లు ఆచారాలు సాంప్రదాయాలకు విలువ నిచ్చే సమాజంలో బడుగు బలహీన వర్గాలకు కూడా సమాన ప్రతిపత్తిని కల్పించాలని పోరాడిన ధీరుదాతుడు మహాత్మ జ్యోతిరావు పూలే భరతావనికే ఒక వేగుచుక్క లాంటివాడని అన్నారు ఇలాంటి మహనీయుడి ఆదర్శాలు ఆశయాలు గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరికి తెలియాలంటే ప్రతి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాలో ప్రతి మండల కేంద్రంలోనూ విద్యాలయాలు కళాశాలలో ఇటర్మీడియట్ విశ్వవిద్యాలయంలో విగ్రహాల ఏర్పాటుకు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. బాలిక విద్యను ప్రోత్సహించడం కాకుండా మహిళోద్ధరణ కూడా పాటుపడిన మహనీయుడైన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల అశ యాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, సమాచార హక్కు చట్టం రాష్ట్ర నాయకులు జయ్యన్న, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేమట గ్రామ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్థిక మంత్రి బుగ్గనకు వినతి

కర్నూలు సిటీ, జులై 01, మనం న్యూస్ : కర్నూలు మండలం లోని రేమట గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ గ్రామస్తులు ప్రతాపరెడ్డి,ఎల్లారెడ్డి మదాసి,మదారి కురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,వినోద్ కుమార్,ఆర్పిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ లు కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు పూర్తిగా పాడైపోయి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని గ్రామానికి అంబులెన్స్ సైతం రావడంలేదని రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలు జరిగి గ్రామ ప్రజలు మరణించిన పట్టించుకునే నాధులు కరువయ్యారని ఈ విషయమై అధికారులను కలిసిన స్పందన లేదని కావున రేమట గ్రామ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేసి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శంకరాచారి వినోద్ కుమార్ వసంత్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

డోన్, జూలై 01, (మనం న్యూస్) : డోన్ పట్టణ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ హనీఫ్, రమ్య శిల్ప. మెయో మాధవి, నవ్య హాస్పిటల్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఆయుర్వేద అమర్నాథ్ డాక్టర్లను డాక్టర్స్ డే సందర్భంగా డోన్ రోటరీ సభ్యులు వీరికి ఘనంగా సన్మానించారు. జరగబోవు కాలంలో వీరి నుండి విద్యార్థులకు మరియు ప్రజలకు ఆరోగ్యముపై అవగాహన కార్యక్రమాలు రోటరీ క్లబ్ ద్వారా నిర్వహించ ఉన్నారు .ఈ కార్యక్రమంలో హాజరైన సభ్యులు వై లక్ష్మిరెడ్డి ఆర్ వి నాయక్ జగన్మోహన్, డిష్ రఫీ, మల్లారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాజయ్య గౌడ్ ఎల్ఐసి శంకర్ గౌడ్, సత్యసేనారెడ్డి ఎస్ బలరాం, జింకల క్రిష్ణ సుగుణాకర్ రావు. తదితరులు పాల్గొన్నారు.

తప్పులు తడకగా పంటల బీమా జాబితా

- ప్రతి ఎకరాకు 15 వేల బీమా ఇవ్వాల్సిందే
- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి

దేవనకొండ, జులై 01, మనం న్యూస్: గత ఖరీఫ్ సీజన్ సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన పంటల బీమా జాబితా తప్పుల తడకగా అస్తవ్యస్తంగా ఉందని వెంటనే దీనిని సవరించి గత ఖరీఫ్లో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 15 వేల రూపాయలు పంటల బీమా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం నాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు రైతు సంఘం మండల కార్యదర్శి సూరి సంజన తండ్రి కథాలు అనారోగ్యంతో మతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి ప్రభాకర్ రెడ్డి మరియు సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజ నేయులు పిఎస్ రాధాకష్ణ జిల్లా నాయకులు బి వీరశేఖర్, కోటకొండ గ్రామానికి రావడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని కోట కొండ ఈదుల దేవర బండ గ్రామాల రైతులతో వారు మాట్లాడారు అదేవిధంగా వర్షాభావ పరిస్థితులలో తీవ్రంగా నష్టపోయిన రైతులను పరామ ర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పంటల బీమా జాబితా రైతులకు ఏమాత్రం ఉపయోగ పడని పద్ధతిలో ఉందని కేవలం మొక్కుబడిగా ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు ప్రభుత్వం పంటల భీమను విడుదల చేసి చేతులు దులుపు కున్నాయని విమర్శించారు దేవనకొండ మండలంలోని రెండు ఎకరాలకు పైగా అన్న రైతుకు 300 రూపాయలు మాత్రమే ఇన్సూరెన్సు వర్తిం చిందని ఇలాంటి వి అనేక ఉన్నాయని పేర్కొన్నారు అంతే కాకుండా జిల్లావ్యాప్తంగా చాలా మండలాల్లో వివిధ పంటలకు పంటల బీమా అమలు కాలేదని దేవనకొండ గోనెగండ్ల గూడూరు మద్దికేర ఓర్వకల్లు మండలాల్లో పత్తి పంటకు పంటల బీమా రాలేదని పేర్కొన్నారు అదేవిధంగా ఆలూరు పత్తికొండ నియోజకవర్గం విస్తారంగా పండేటి వంటి టమోటా పంటకు కూడా బీమా అమలు కాలేదని పేర్కొన్నారు ప్రకతి వైపరీత్యాల వలన తీవ్రంగా నష్టపోతున్న కూడ పంటల బీమా వర్తింప చేయకుంటే రైతు మనగడ

కష్టమవుతుందని, ఇప్పటికే వ్యవసాయం భారమై రైతులంతా కూలీలుగా మారిపోతున్నారని పేర్కొన్నారు. కనీస మద్దతు ధర లేదు, పెరుగుతున్న టువంటి విత్తనాలు, మందులు ఎరువులు ధరలు, కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, అధిక పెట్టుబడులతో వ్యవసాయ రంగం నానాటికి కుదేలవుతుందని ఆదుకో వాల్సిన ప్రభుత్వాలు చేతులు ఎత్తేస్తున్నాయని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తుందని పశ్చిమ ప్రాంతంలోని సాగునీటి ప్రధాన వనరులైన టువంటి హంద్రీనీవా, వేదావతి, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల తదితర ప్రాజెక్టులు లను ప్రభుత్వం అటక ఎక్కించిందని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలని రైతులు ఆకాంక్షల కనుగుణంగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు పంటల బీమా పథకం పై పునరాలోచించి ప్రతి ఎకరాకు 15000 పంటల బీమా వర్తింపజేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్ అధ్యక్షులు రాఘవేంద్ర సిఐటియు మండల కార్యదర్శి అశోక్ డివైఎఫ్ఐ మండల నాయకులు కే శ్రీనివాసులు, కోటకొండ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ 'అమ్మ ఒడి' ఇవ్వాలి కోతలెందుకో మరి

కర్నూలు, జులై 01, మనం న్యూస్ : పిల్లల చదువుల కోసం 'జగనన్న అమ్మ ఒడి' పేరిట ప్రతి ఏటా ప్రభుత్వం అందించే నగదు సాయం పొందే తల్లులు నిరుటి కంటే ఈయేడు లక్షా 34 వేల మంది తగ్గారు.ఎందుకని అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఆనంద్ సూటిగా ప్రశ్నించారు అనంతరం కర్నూలు నగరంలో సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క సంవత్సరంలో అమ్మ ఒడి లో ఇంత మంది లబ్ధిదారులు తగ్గారంటే బడికిపోయే పిల్లలు తగ్గారనుకుంటే పొరపాటే అవుతుంది పథకం లబ్ధికి ప్రభుత్వం విధించిన కఠిన ఆంక్షలే 'అమ్మఒడి' లబ్ధికి తల్లులను దూరం చేశాయి అని ఆయన ప్రశ్నించారు పిల్లలను బడికి పంపించడమే తల్లులు చేయాల్సిన పని, చదివించే బాధ్యత ప్రభుత్వానిదేనన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వ ప్రతినకు చిత్తశుద్ధి లోపించిందని గడచిన నాలుగేళ్లల్లో 'అమ్మఒడి' అమలు తీరుతెన్నులను పరిశీలించిన వారెవరికైనా అర్థమవుతుందన్నారు. ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకొనే పిల్లల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా ప్రతి ఏటా రూ.15 వేలు జమ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ప్రభుత్వం లోకొచ్చాక స్కీం రూపకల్పనలోనే ఎంతమంది పిల్లలున్నప్పటికీ ఒక్కరికే నగదు బదిలీ అని సవరించారు. అప్పుడే పథకం సగం చిక్కి పోయిందన్నారు సర్కారు పెట్టుకొనే నిధులు గణనీయంగా తగ్గాయని తొట్టతొలిగా వేసిన ఆ షరతుకు కాలక్రమంలో మరెన్నో షరతులొచ్చి 'అమ్మఒడి' లబ్ధికి తూట్లు పొడుస్తున్నాయని ఆయన ఆరోపించారు. 'అమ్మఒడి'కి ప్రభు త్వం తతిమ్మా సంక్షేమ పథకాల నిబంధనలను వర్తింపజేసిందని ప్రధానంగా ఆరు అంశాల ప్రాతిపదికన వలంటీర్లను ఒకటికి పదిసార్లు ఇంటింటికీ తిప్పి దుర్భిణీ వేసి లబ్ధిదారులను ఎంపిక చేసింది. అవన్నీ దుర్మార్గమైన ఆంక్షలు. విద్యుత్ వినియోగం సగటున నెలకు 300 యూనిట్లు దాటకూడదని ప్రభుత్వం పలు రూపాల్లో పలుమార్లు కరెంట్ ఛార్జీలు పెంచినందున ఆ నిబంధనను పలువురు అనివార్యంగా దాటారని అంతమాత్రం చేత వారందరూ ధనవంతులు కాలేరుగా ఆయిన ప్రభుత్వం నుంచి జీతం పొందేవారికి 'అమ్మఒడి' లేద న్నారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీల వంటి స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్‌సోర్స్, సిబ్బందిని మినహాయించారు. పట్టణాల్లో వంద అడుగుల ఇల్లు ఉండకూడదు. ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసి ఉండకూడదు. ఫోర్ వీలర్ ఉండకూడదు. స్టూడెంట్ హాజరు 75 శాతం తప్పనిసరి. ఇవి కాకుండా ఎప్పటికప్పుడు బయోమెట్రిక్ అథంటికేషన్, ఇ-కెవైసి, ఆధార్-బ్యాంక్ అకౌంట్ అనుసంధానం. ఈ షరతుల వలన గతంలో లబ్ధి పొందిన తల్లులు కూడా ఈసారి అమ్మ ఒడికి దూరమ య్యారు సాధారణంగా ఏడాదికి ఏడు స్కూళ్లకొచ్చే పిల్లలు పెరుగుతారు. ఆ మేరకు లబ్ధిదారులూ పెరగాలి తప్ప అందుకు విరుద్ధంగా లబ్ధిదారులు తగ్గడాన్నిబట్టి ఆంక్షల మాటున ప్రభుత్వ కోతల ఉద్దేశం ఇట్లే బహిర్గ తమవుతుంది. నిరుడు లబ్ధి పొందిన తల్లుల సంఖ్య 43.95 లక్షలు కాగా ఇప్పుడు 42.61 లక్షలకు తగ్గిపోయింది. తమది సంక్షేమ రాజ్యమని ఘనంగా చెప్పుకునే ప్రభుత్వం నిబంధనల పేరుతో ప్రజలను సంక్షేమ పథకాలకు దూరం చేయడం వలన ప్రజలను వంచించడమేనని 'అమ్మఒడి' తీసుకుంటే ఒక వైపు లబ్ధిదారులను తగ్గిస్తూ మరోవైపు రూ.15 వేలు ఇస్తామని, స్కూళ్ల నిర్వహణ, టాయిలెట్ల నిర్వహణ పేరిట రూ.2 వేలు కోత పెట్టి ఆ నిధులను ఆదా చేసుకున్నారు. 2021లో 6,673 కోట్లు, 2022లో 6,595 కోట్లు జమ చేయగా 2023లో 6,392 కోట్లేనన్నారు. నిధుల తగ్గుదలే పథకం పలచపడడానికి నిదర్శనమని సెకండరీ స్థాయిలో మధ్యలోనే బడి మానేస్తున్న పిల్లల శాతం ఆలిండియా సగటుతో పోల్చితే ఎ.పి.లో చాలా ఎక్కువగా ఉందన్నారు కోవిడ్‌తో విద్యా వ్యవస్థ దెబ్బతినిందని పేదరికం వలన బాలలు బడికి దూరం జరిగి పనులు చేసుకుంటూ బాల కార్మికులుగా మారడం సమాజా నికి చేటేనని ఈ పరిస్థితుల్లో 'అమ్మఒడి' వంటి సర్కారీ సాయాలు పెరగాలేకాని తగ్గకూడదని విద్య కార్పొరేటీకరణ జరిగి ఎల్‌కెజికి రూ.లక్ష వసూలు చేసే యుగం నడుస్తోందని ఈ స్థితిని కేంద్రం తెచ్చిన నూతన విద్యావిధానం మరింత పటిష్టం చేస్తోందన్నారు రాష్ట్రం సైతం అదే కోవలో స్కూళ్ల విలీనం, ఎయిడెడ్ స్కూళ్ల రద్దు అంటూ పేదలకు ఇప్పటికీ వరకు ప్రభుత్వ బడులే దిక్కుని ఆ రీత్యా సర్కారీ విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి పేదలకు, సామాన్యులకు ఊరటనిచ్చే 'అమ్మఒడి' పథకాలకు సార్వజనీనత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమం

పత్తికొండ, జూలై 01, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల కేంద్రమైన మద్దికేర మండలం బసినేపల్లి, గ్రామంలో పత్తికొండ మండలం సూరు, గ్రామంలో తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామ సచివాలయాలలో పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. మన ముఖ్యమంత్రి జగనన్న ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశ్యం తో సంక్షేమ పథకాలు అందని ఏ కుటుంబం కూడా ఉండకూడదని జగనన్న సంక ల్పించారని, వారి సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని అందులో భాగంగా ఈరోజు మద్దికేర మండలం బసినేపల్లి, పత్తికొండ మండలం సూరు, తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామ సచి వాలయలలో పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ పాల్గొని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, మరణ, జనన, పొలం పట్టాదారు పాసు పుస్తకాలు, వివాహ దవీకరణ పత్రము, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, హౌస్ ఓల్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డులు కోసం అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులందరికీ గ్రామ నాయకులు, సచివాలయం కన్వీనర్లు మండల అధికారుల చేతుల మీదుగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ఘనంగా ఉచిత వైద్య శిబిరం

నంద్యాల ప్రతినిధి, జూలై 01, మనం న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఎ సహకారంతో, నంద్యాల తిరుమల పునీత్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత నిర్వహణలో, డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం శనివారం నిర్వహించిన ఉచిత చెవి ముక్కు గొంతు చర్మవ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణ ముఖ్య అతిథిగా, రోటరీ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్, ఫైనాన్స్ కార్యదర్శి డాక్టర్ రవీంద్రనాథ్ గౌరవ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ హరిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐ ఎం ఎ సమాజంలోని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పని చేస్తుందని చెప్పారు. ప్రజలకు వైద్యులకు మధ్య దూరం పెరగరాదని, పరస్పర విశ్వాసంతో సత్సం బంధాలు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్ కోశాధికారి డాక్టర్ పనిల్, శాంతిరాం వైద్య కళాశాల సూపరిండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, మిషన్ పింక్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సౌజన్య.నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నర్మదా,మిషన్ పింక్ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, కార్య దర్శి డాక్టర్ మాధవి అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు. డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు.సభానంతరం సాయంత్రం వరకు జరిగిన వైద్య శిబిరంలో డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత దాదాపు మూడు వందల మంది రోగులను చూసి అవసరమైన పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ధోనీ మాస్టర్ మైండ్ సత్తా అప్పుడే అర్థమైంది..

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనిపై వెంక టేశ్ అయ్యర్ తాజాగా ప్రశంసలు కురిపించాడు. కెప్టెన్‌గా ధోనీ మాస్టర్ మైండ్‌ను అర్థం చేసుకోవడం ఎవరికీ సాధ్యం కాదని అభిప్రాయపడ్డాడు. ఈ క్రమం లోనే కెప్టెన్ కూల్ ప్లానింగును చూసి షాక్‌కు గురైన ఓ సందర్భాన్ని మీడియాతో పంచుకున్నాడు. ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో జరిగిన ఆసక్తికర మైన సంఘటనను గుర్తు చేసుకున్నాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా తరఫున నేను, ఇంకో బ్యాటర్ ఇద్దరం క్రీజులో ఉన్నాం. ఆ టైమ్‌లో నేను నాన్‌స్ట్రైకింగ్‌లో ఉన్నా అప్పుడు స్టైకర్ కోసం షార్ట్ థర్డ్ మ్యాన్, కవర్స్ వద్ద ఒక్కొక్కరినీ ఉంచాడు. బౌలర్ బాల్ వేసేందుకు రెడీ అవుతుండగా ధోనీ మళ్లీ ఫీల్డింగ్‌లో మార్పులు చేశాడు. మరో ఫీల్డర్‌ను పిలిచి వేరే ఒక ప్లేస్లో ఉంచాడు. అది చూసి ఆశ్చర్యపోయా. అక్కడ ఎవరైనా ఫీల్డర్‌ను పెడతారా అని అనుకున్నా. కానీ తర్వాత వేసిన బంతిలోనే మా బ్యాటర్ ఔటయ్యాడు. ధోనీ ఎక్కడైతే ఫీల్డర్‌ను పెట్టాడో అక్కడికే క్యాచ్ ఇచ్చి పెవిలియన్కు చేరాడు. అలా ఎలా జరిగిందో అర్థం కాలేద న్నారు. ఓ మూడు నాలుగు బంతుల తర్వాత ఔటయి ఉండొ చ్చు కదా.. తర్వాత బాల్‌కే ఎలా జరిగిందో కాక ఆశ్చర్యపోయానని వెంకటేశ్ అయ్యర్ తెలిపాడు. ధోనీ మాస్టర్ మైండ్ పవర్ ఇదేనని తర్వాత అనుకున్నా అంటూ అప్పటి సంఘటనను గుర్తు చేసుకున్నాడు.

వరల్డ్ కప్‌లో సెక్యూరిటీ చెక్.. పాక్ నుంచి ప్రత్యేక సెక్యూరిటీ బృందం!

వన్డే వరల్ కప్ కోసం తమ జట్టును పంపాలా? వద్దా? అని పాకిస్తాన్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదట. దీనికోసం ప్రత్యేకంగా ఒక సెక్యూరిటీ బృందాన్ని భారత్కు పంపాలని పాక్ ప్రభుత్వం డిసైడ్ అయింది. భారత్లో పాకిస్తాన్ మ్యాచు లు ఉన్న నగరాల్లో ఈ సెక్యూరిటీ బృందం ముందుగా పర్యటిస్తుందని, ఇక్కడి భద్రతా చర్యలను పరిశీలిస్తుందని సమాచారం. ఈ బృందం ఇచ్చిన నివేదికను బట్టే పాక్ జట్టును పంపేందుకు ఆ దేశ ప్రభుత్వం పచ్చ జెండా ఊపుతుందని తెలుస్తోంది. భారత్కు సెక్యూరిటీ బృందాన్ని ఎప్పుడు పంపాలనే నిర్ణయం పీసీబీ కొత్త చైర్మన్ తీసుకుంటాడు. 'పీసీబీ ప్రతినిధులతో కలిసి ఈ డిలిగేషన్ భారత్కు వెళ్తుంది. అక్కడ పాకిస్తాన్ మ్యాచ్లు ఉన్న నగరాల్లో వరల్ కప్ కోసం తీసుకున్న భద్రతా చర్యలను పరిశీలిస్తుంది' అని ఇంటర్ ప్రావిన్షియల్ కో-ఆర్డినేషన్ (స్పోర్ట్స్)కు చెందిన ఒక అధికారి తెలిపాడు. పాకిస్తాన్ మ్యాచ్లు ఉన్న చెన్నై, బెంగ ళూరు, హైదరాబాద్, కోల్కతా, అహ్మదాబాద్లో ఈ డిలిగేషన్ పర్యటిస్తుందని సదరు అధికారి స్పష్టం చేశాడు. 'భారత్లో పర్యటనకు ముందు ఇలా ప్రభుత్వం నుంచి పీసీబీ అనుమతి కోరడం మామూలే. అప్పుడు ఇలా ఒక డిలిగేషన్ను పంపడం కూడా చాలా కాలంగా జరుగుతున్నదే' అని ఆ అధికారి చెప్పాడు. ఆయా నగరాల్లో ఉన్న అధికారులతో ఈ డిలిగేషన్ సభ్యులు చర్చలు జరుపు తారట. 'ఈ నగరాల్లోని ప్రభుత్వ అధికారులతో డిలిగేషన్ సభ్యులు మాట్లాడ తారు. ఆ తర్వాత ఆటగాళ్లు, అభిమానులు, అఫీషియల్స్, మీడియా.. ఇలా అంద రికీ ఎలాంటి భద్రత కల్పిస్తున్నారని పరిశీలించడం జరుగుతుంది. ఒక వేళ ఈ డిలిగేషన్ కనుక ఒక వేదికలో ఆడటం కుదరదంటే.. దాన్ని మార్చాలని నివేదిక ఇస్తుంది. ఈ నివేదికను పీసీబీ తీసుకెళ్లి ఐసీసీ, బీసీసీఐకి అందజేస్తుంది' అని తెలి పాడు. గతంలో టీ20 వరల్ కప్లో భారత్, పాక్ మ్యాచ్ను మొహాలీ నుంచి మార్చ డానికి కూడా ఇలా డిలిగేషన్ ఇచ్చిన నివేదికే కారణమని ఆ అధికారి వివరిం చాడు. అలాగే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే వరకు పాక్ ఈ టోర్నీ ఆడు తుందా? లేదా? అనే విషయం చెప్పలేమన్నాడు. మరి ఈ డిలిగేషన్ ఎప్పుడు భారత్ బయలు దేరుతుందో చూడాలి.

వరల్డ్ కప్ షెడ్యూల్‌లో మార్చాలంటూ.. బీసీసీఐ ప్రెసిడెంట్‌కు లేఖ!

వరల్డ్ కప్ షెడ్యూల్ విషయంలో బీసీసీఐ అన్యాయంగా ప్రవర్తించిందని పంజాబ్ క్రీడాశాఖ మంత్రి గుర్మీత్ సింగ్ మీట్ హేయర్ మండిపడ్డారు. చాలా వివక్షతో వరల్డ్ కప్ వేదికలను కేటాయించారంటూ ఆరోపణలతో బీసీసీఐకి లేఖ రాశాడు. పంజాబ్లో కూడా కొన్ని వరల్డ్ కప్ మ్యాచులు నిర్వహించాలంటూ బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీని కోరాడు. ఈ ఏడాది చివర్లో జరిగే వరల్డ్ కప్.. భారత్లోనే జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన షెడ్యూల్ను ఇటీవలే ఐసీసీ ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం మొత్తం 10 వేదికల్లో వరల్ కప్ మ్యాచులు జరుగుతాయి. అయితే పంజాబ్, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎలాంటి మ్యాచ్లు కేటాయించలేదు. ఈ క్రమంలోనే వరల్ కప్ వేదికల కేటాయింపు లోపభూయిష్టంగా ఉందంటూ గుర్మీత్ సింగ్ ఆరోపణలు చేశారు. 'గొప్ప ధైర్యం, చక్కని మర్యాద, సెక్యులర్ ఆలోచనలపై నమ్మకం తది తర అంశాల్లో పంజాబ్కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. బిషన్ సింగ్ బేడీ, మొహిందర్ అమర్నాథ్, యష్పాల్ శర్మ, మదన్ లాల్, నవజోత్ సింగ్ సిద్ధూ, హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్, శుభ్మన్ గిల్, అర్షదీప్ సింగ్ వంటి ఎందరో ప్రముఖ క్రికెటర్లను భారత క్రికెట్కు అందించిందీ రాష్ట్రం' అని గుర్మీత్ సింగ్ తన లేఖలో పేర్కొన్నారు. పంజాబ్లోని క్రీడా సౌకర్యాలు ప్రపంచ అత్యున్నత స్థాయిలో ఉన్నాయని గుర్మీత్ సింగ్ అన్నారు. మొహాలీలో 1996, 2011 వరల్ కప్ సెమీఫైనల్ మ్యాచులు జరిగాయని గుర్తు చేశారు. అలాగే 2016 టీ20 వరల్ కప్ మ్యాచుల్లో కూడా రెండు మ్యాచులు జరిగాయని చెప్పారు. అలాంటి చరిత్ర ఉన్న మొహాలీలో ఇప్పుడు కూడా వరల్ కప్ మ్యాచులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలాగైనా తమ రాష్ట్రంలో వరల్ కప్ మ్యాచులు జరిగేలా చూడాలని లేఖలో కోరారు.



మనం సినిమా
manamcinema

సలార్ టీజర్‌పై లేటెస్ట్ బజ్

ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా పాన్ ఇండియా మూవీ లవర్స్ కూడా ఎంతో ఎగ్జైటింగ్‌గా అయితే ఈ సాలిడ్ టీజర్ కట్ కోసం దాదాపు రెండు ఏళ్ళు నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఇక ఫైనల్ గా అయితే ఇపుడు సలార్ టీజర్ పై కొంచెం కొంచెం క్లారిటీ వినిపిస్తుంది. ఇక ఈ జూలై మొదటి వారంలోనే సలార్ టీజర్ వస్తున్నట్టుగా స్ట్రాంగ్ బజ్ ఉండగా. జూలై 1తో సలార్ మంత్ అయితే స్టార్ట్ అయ్యిపోయింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అవైటెడ్ టీజర్‌పై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ ఇప్పుడు విని పిస్తుంది. ప్రస్తుతం మేకర్స్ సినిమా టీజర్‌కి సంబంధించి ఫైనల్ అవుట్ పుట్‌పై వర్క్ చేస్తున్నారట. ఇది అయ్యిపోతే అనౌన్స్మెంట్ మరో రెండు రోజుల్లో వచ్చేస్తుంది అని తెలుస్తుంది. మరి ఈ డేట్ ఎప్పుడు అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

పవన్ సినిమాలో ఐశ్వర్య మీనన్

ఒక్కోసారి అదృష్టం ఏ రూపంలో వస్తుందో ఎవ్వరూ గెస్ చేయలేరు. ప్రస్తుతం అలాంటి అదృష్టాన్ని దక్కించుకుంది స్పై బ్యూటీ ఐశ్వర్య మీనన్. అప్పుడెప్పుడో పదేళ్ల క్రితం సిద్ధార్థ్ నటించిన 'లవ్ ఫేయిల్యూర్' సినిమాలో శివానీ అనే ఓ కీలక పాత్రలో మెరిసిన ఈ బ్యూటీ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ తమిళ, కన్నడ సినిమాలు చేసింది. మళ్లీ పదేళ్ల తర్వాత స్పై సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. రెండు రోజుల క్రితం విడుదలైన స్పై సినిమాకు మిక్స్డ్ రివ్యూలు వచ్చాయి. కానీ కలెక్షన్లు మాత్రం వీర లెవల్లో వస్తున్నాయి. ఈ సినిమాలో నిఖిల్ నటన గురించి ఎంతలా మాట్లాడుకుం టున్నారో.. ఐశ్వర్య మీనన్ నటన గురించి కూడా అంతే మాట్లాడుకుంటున్నారు. ఏదో సినిమా అన్నాక హీరోయిన్ రోల్ ఉండాలి కాదా అనే విధంగా కాకుండా స్పై సినిమా లో ఐశ్వర్య పాత్రకు మంచి ఇంపార్టెన్స్ ఉంది. దాన్ని ఐశ్వర్య కూడా పర్ఫెక్ట్‌గా యుటిలైజ్ చేసుకుంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో ఐశ్వర్య అదరగొట్టిందను పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ బ్యూటీకి ఏకంగా పవన్ సినిమాలో నటించే చాన్స్ పట్టేసినట్లు తెలుస్తుంది. పవన్ ప్రస్తుతం నటిస్తున్న ఓజీ మూవీలో ఓ కీలకపాత్ర కోసం చిత్రయూనిట్ ఐశ్వర్యను సంప్రదించగా.. ఆమె వెంటనే సినిమా చేయడానికి ఒప్పుకుందట. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ లైనప్‌లో ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు సైతం ఎంతో ఎగ్జైటింగా ఈ ప్రాజెక్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. పవన్ సైతం ఈ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ఆలోచనలో ఉన్నాడట.

జక్కన్నకు అరుదైన గౌరవం.. ఐఎస్‌బీసీ చైర్మన్‌గా నియామకం

బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి. తెలుగోడి సత్తా ఏంటో ఈ రెండు సినిమాలతో ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ రెండు చిత్రాల ద్వారా అంతర్జాతీయంగా ఎన్నో అవార్డులను అందుకున్న రాజమౌళికి.. తాజాగా మరో అరుదైన గౌరవం దక్కింది. గ్రామీణ స్థాయి నుంచి క్రికెటర్స్ ప్రతిభను ప్రోత్సహించేందుకు రూపొందించిన ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్ (ISBC) తమ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడిగా రాజమౌళిని ఎన్నుకుంది. ఈ సంస్థ దేశంలో స్కూల్ పిల్లల్లో క్రికెట్ను ప్రోత్సహించేందుకు కృషి చేస్తోంది. త్వరలోనే ఐఎస్బీసీ (ISBC) చైర్మన్‌గా రాజమౌళి బాధ్యతలు చేపట్టనున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.